ANDHRA JYOTI Vijayawada Regd. No H 645 ★★★ Telephone 434

122372



ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 8 :: సంచిక 12 | విజయవాడ, జులై 12, 1967 బుధవారం | 6 పేజీలు :: 12 పైసలు

ఆంధ్రప్రాంతానికి ప్రత్యేకంగా కొత్త కౌలుదారీ చట్టం

త్వరలో బిల్లును ప్రవేశపెట్టనున్నట్టు రెవిన్యూమంత్రి శ్రీ వి.బి.రాజు ప్రకటన

పాత తెలంగాణా చట్టం మార్పుకు ప్రాంతీయ సంఘం అనుమతించలేదని వివరణ

భూమిశిస్తు రద్దుపట్ల ప్రభుత్వవైఖరికి నిరసనగా ప్రతిపక్షాల వాకౌట్

రెవిన్యూశాఖ బడ్జెట్టు డిమాండుకు శాసనసభ ఆమోదం

("ఆంధ్రజ్యోతి" పత్రికవిధి) హైదరాబాద్, జులై 11 —

రాష్ట్రం మొత్తానికి వర్తించే సమగ్ర కౌలుదారీ చట్టం స్థానే, ఆంధ్ర ప్రాంతానికి మాత్రమే వర్తించే ప్రత్యేకమయిన కొత్త కౌలుదారీ చట్టాన్ని ప్రభుత్వం త్వరలో తీసుకు వస్తుందని రెవిన్యూమంత్రి శ్రీ వి బి. రాజు నేడు శాసనసభలో వెల్లడించారు.

రెవిన్యూ శాఖ పద్దులపై జరిగిన మూడు రోజుల చర్చకు సమాధానం చెబుతూ, పాత తెలంగాణా కౌలుదారీ చట్టాన్ని మార్చుతూ, కొత్తగా సమగ్ర చట్టాన్ని ప్రవేశపెట్టేందుకు తెలంగాణా ప్రాంతీయ సంఘం అనుమతి ఇవ్వలేదని శ్రీ రాజు తెలియజేశారు.

త్వరలోనింగా తెలంగాణా కౌలుదారీ చట్టాన్ని మార్చడానికి వీలులేక పోయిందన్నారు.

ఆంధ్ర ప్రాంతానికి ప్రత్యేకంగా కొత్త కౌలుదారీ చట్టాన్ని త్వరలో రూపొందించడానికి ప్రభుత్వం సంకల్పించిందన్నారు శ్రీ రాజు

భూకమతాల పరిమితి పరిమితులను విస్తృతం చేయటాన్ని అడ్డు జరిపినందువల్ల ఏ మితి మించి 55 వేల ఎకరాల భూమి ఎంపికికి మిగిలినట్టు తేలిందన్నారు రెవిన్యూ మంత్రి.

24, 805 భూన్యాయములు ఎసిన ప్రకటనలనుబట్టి ఈ విషయం తలిందన్నారు.

పరిమితిని మించి వున్న ఈ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఎంపికైనవారికి 80 లక్షల రూపాయల నష్టపరిహారం అయా భూస్వాములకు చెల్లించవలసి వుంటుందన్నారు.

గ్రామ వ్యవస్థను ఏటిషం చేయాలని అంటూ శ్రీ రాజు, 'ల్యాండ్ రికార్డు, రికార్డు సర్వే, క్రాప్ రికార్డు' సక్రమంగా జరగాలంటే వుండేట్టు చూడడం ముఖ్యమన్నారు.

ఎంపికైన వ్యవస్థను ఏటిషం చేసేందుకు జిల్లాలను పుంస్యా స్థిక రించాలని ప్రభుత్వం అలోచిస్తున్నా, ఆర్థిక ఇబ్బందులు దృష్ట్యా, ఈ చర్యను ప్రస్తుతానికి వరిమించామని మంత్రి తెలియజేశారు.

జిలా వారులో కలెక్టర్లకు ప్రత్యేకమయిన గుమస్తాలు బ్యాస్తాలు కలుగజేయ్యడమ ఎమ్. టి. రాజు రిపోర్టులో ముఖ్యాంశమని శ్రీ రాజు తెలియజేశారు

గ్రామాధికార్లు సమస్యలను ప్రభుత్వం త్వరలో పరిష్కరిస్తుందన్నారు. తెలంగాణాలో వి వరన్‌దారి విధానాని, అంతం చేస్తుందన్నారు. అవసరమైతే పునరిహారమైనా చెల్లించి వరనీదారి విధానాన్ని రద్దు చేస్తుందని అన్నారు.

జమీందారులు. ఈనాందారులు పోయిన తరువాత. ఇంకా వరన్‌దారులు వుండడం సుంచిది కాదన్నారు

తెలంగాణాలో పదివేల గ్రామాలకు 50 వేల గ్రామాధికారులున్నారన్నారు.

భూ సంస్కరణలను చాలా విజయవంతంగా కొంగ్రెసు ప్రభుత్వం చేసిందన్నారు శ్రీ రాజు.

ఈ సందర్భంలో సభలో కొంతసేపు వాగ్వివాదం చెలరేగింది.

అబ్సెంటీ ల్యాండ్ లార్డు వుండే పద్ధతి పోవాలన్నారు శ్రీ రాజు. అంటే అర్థమేమిటి అని సి. మాదవరావు ప్రశ్నించారు

శ్రీ రాజు: పెసెంటు వున్న ప్రతి వాడు అబ్సెంటీ లాండ్‌లార్డా?

సి. మాధవి: కౌలుకిఇస్తుకుండా కూలీలను పెట్టి పేద్దు చేయించేవాడు మీదృష్టిలో అబ్సెంటీల్యాండ్‌లార్డు కాడా?

శ్రీ రాజు: అయ్యా మాటిమాటికి నా ఉపన్యాసానికి అభ్యంతరం పెడుతూంటే నేను ఉపన్యాసాన్ని ఆపివేయవలసి వస్తుంది

సభ్యులు అభ్యంతరం పెట్టకూడదని డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవనాయక్ కోరారు. శ్రీ రాజు ఉపన్యాసాన్ని కొనసాగించారు.

ముందుగా శ్రీ రాజు భూ సంస్కరణలు అంటే అభిప్రాయాల పుట్ట అని ప్రసంగాన్ని ప్రారంభించగానే సభలో వాగ్వివాదం చెలరేగింది.

వి. వి. కె. రావు: భూసంస్కరణలకు మంత్రిగారిచ్చే వివరణనే అదనా?

శ్రీ రాజు: నేనింకా ఉపన్యాసాన్ని పూర్తిగా ప్రారంభించలేదు. బండి ఇంకా ఎక్కి ప్లాటుఫారంపదిని బయలుదేరలేదు.

వి. వి. కె. రావు: అయ్యా! బండి ప్లాటుఫారం మీదలేదు. అసలు పట్టాల మీద లేదనది నా అభ్యంతరం.

మంత్రిగారి ఉపన్యాసం అయిన తరువాత సభ రెవిన్యూ పద్దులను ఆమోదించింది.

ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

హైదరాబాద్ జులై 11— ఎతిపక్ష సభ్యులు లేకుండా నేడు అసెంబ్లీ రెవిన్యూ పద్దులను ఆమోదించింది. ఈ సమయంలో కాంగ్రెసు సభ్యులు అధికారంగా బల్లలను కొడుతూ సంతోషంతో కేకలు వేశారు.

కొత్తగా మ్యాజారిటీ 40.105 ఓట్ల తేడాతో వీ పోవడంతో, స్పీకరు పద్దులను ఓటింగుకు పెట్టారు ప్రతిపక్ష సభ్యులు స్పీకరు దృష్టిని మళ్ళించడానికి విఫలయత్నంచేసి తర్వాత బలలు చరిచారు.

సీమాంధ్ర డెమొక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ లచ్చన్న, భూమిశిస్తు విధానంపై ప్రభుత్వంపైఖరికి నిరసనగా తాము వాకౌట్ చేస్తున్నామని ప్రకటించారు.

డెమొక్రాటిక్ ఫ్రంటుతో పాటు పి.డి.పి. ఇండిపెండెంటు సభ్యులు ఇతరులుకూడా బయటకువెళ్ళిపోయారు ఇద్దరు ఇండిపెండెంట్లు శ్రీ దస్సిడి వెంగయ్య, శ్రీ ఎన్ రామలింగం వాకౌట్‌లో పాల్గొనలేదు

కోతతీర్మానాలను ఓటింగ్‌కు పెట్టినప్పుడు ప్రతిపక్షసభ్యులు అరుపులు డివిజన్‌కోరారు.

అంతకుముందు రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు పద్దులకు సమాధానమిచ్చారు.

మద్రాసు అసెంబ్లీలో వ్యవసాయమంత్రి శ్రీ ఎ. గోవిందస్వామి జులై 10 వ తేదీన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ రాష్ట్రంలోని కరువుతో పైన ప్రాంతాలలో ఎకరపుల భీమా పథకాన్ని ప్రవేశపెట్టడానికి నిశ్చయించినట్టు తెలియజేశారు.



సంయుక్త విధాయక దళానికి (ఎస్.వి.డి) చెందిన వారిలోనే వొందరు తమ మిశ్రమ మంత్రివర్గ సభ్యుడైనశ్రీ మాన్‌సింగ్ వర్మకు వ్యతిరేకంగా కౌన్సిల్ ఉపఎన్నికలో ఓటుచేసి, ఓడించినందున ఆయన తన మంత్రిపదవికి రాజీనామా పెట్టవలసి వచ్చింది

అస్సాం మెయిల్‌కు ప్రమాదం

8 మందికి గాయాలు

గౌహతి, జులై 11— ఈశాన్యపు సరిహద్దు రైల్వేలో మెయిల్ డిగ్-మేరియాని సెక్షనులోని ఖోటి, బొకాజన్ స్టేషనుల మధ్య నేటి ఉదయం అస్సాం మెయిల్‌కు సంభవించిన ప్రమాదంలో ఎనమండుగురికి స్వల్పమైన గాయాలు తగిలినట్లు ఇక్కడ అధికారపూర్వకంగా ప్రకటించారు

ఈ ప్రమాదంలో దిపెట్టెలు పట్టాలను తప్పి పోయినట్టు తెలుస్తున్నది.

దిమపూర్ లామ్‌డింగ్‌ల నుంచి ప్రమాదస్థలికి వైద్యబృందాలు హుటాహుటిని వెళ్ళాయి.

ప్రమాదకారణాలు తెలియరాలేదు

ఈ సంవత్సరం ఈ రైల్వేలో జరిగిన ప్రమాదాలలో ఇది మూడవది

ఇండియాకు కోటిడాలర్ల గోధుమ సప్లయి

ఆస్ట్రేలియా సుముఖత

కాన్‌బెరా జులై 11 — ప్రధాని క్లిఫ్ టన్ యాండేలకి కావలసిన గోధుమ సప్లయ్ అయ్యేటట్టు చూసే విధంగా ఆహారధాన్యాల పరిస్థితి ఎలా ఉందో తెలియచేయమని నేడు హుటాహుటిన ఇక్కడికి వచ్చాను.

ఆస్ట్రేలియా నుంచి గోధుమ ఏరైనంత త్వరలో రవాణా కావడానికి గల అవకాశాల గురించి ఆయన చర్చలు జరిపారు.

అదనంగా గోధుమను సంగ్రహించడానికి, గణనీయమైన మొత్తంలో గోధుమను తిరిగి కొనుక్కోవడానికి గల అవకాశాల గురించి ఆయన ఇక్కడి ప్రభుత్వ అధికారులతో సమావేశమయ్యారు

ఆస్ట్రేలియా ప్రభుత్వం తన కోత్తిదిట్టంలో ఇండియాకు ఒక కోటి డాలర్ల విలువ గల గోధుమను కొనుక్కోగా సప్లయి చేయడానికి అవకాశాన్ని కల్పించవచ్చునని పశ్చిమదేశాలకు తెలియజేశాయి

అది కిందట సంవత్సరం ఇండియాకు ఆస్ట్రేలియా ఎంపిన గోధుమ మొత్తంతో దాదాపు సమానంగా వుండవచ్చునని వారు చెప్పారు

అంటే ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా పెక్కు దేశాలనుంచి ఇండియాకు గోధుమ రవాణా కావడంలో తీవ్రమైన ప్రతిబంధకాలు కలిగి దృష్ట్యా ఆస్ట్రేలియాని అధికారులతో సంప్రదింపులు జరిపే నిమిత్తం శ్రీ దేశాయి ఇక్కడికి వచ్చారు.

నౌకల మళ్ళింపుకు తిరస్కృతి

న్యూఢిల్లీ జులై 11—పశ్చిమ ఆసియాలో జరుగుతున్న యుద్ధం వల్ల భారతదేశానికి ఆహారధాన్యాల రవాణా ఆలస్యం అవుతున్నదని అందువల్ల ఇతర దేశాలనుంచి ఆహారధాన్యాల నౌకలను ఇండియాకు మళ్ళించాలని చేసిన యాచనకు ఆస్ట్రేలియా ప్రభుత్వం సమ్మతించలేదు

నేడు ఇక్కడ ఎకోత్తరాల సమయంలో ఆహారశాఖ సహాయమంత్రి శ్రీ ఎ. సి. షండే ఈ సమాచారాన్ని తెలిపారు.

ఎగువ సీలేరు హైడ్రోఎలెక్ట్రిక్ ప్రాజెక్టు

రెండు యూనిట్లలో త్వరలో ఉత్పత్తి ప్రారంభం కాగలదని అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

పోచంపాడు, ఎగువకృష్ణ, ప్రాణహిత ప్రాజెక్టులు దర్యాప్తులో వున్నట్టుకూడా వెల్లడి

విద్యుచ్ఛక్తి శాఖ పద్దులపై చర్చ ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" పత్రికవిధి) హైదరాబాద్, జులై 11—

ఎగువసీలేరు హైడ్రోఎలక్ట్రిక్ పథకంలో 60 మెగావాట్ల శక్తిగల రెండుయూనిట్లు 1967-68 లో ఉత్పత్తిని ప్రారంభించగలవని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో విద్యుచ్ఛక్తి పద్దులను ప్రవేశపెడుతూ పేర్కొన్నారు

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం విద్యుచ్ఛక్తి పరిస్థితి ఆశాజనకంగా వున్నదని. ఎలెక్ట్రిసిటిబోర్డు ఆదాయం కూడా అనేక రెట్లు పెరుగుతున్నదని ముఖ్యమంత్రి వివరించారు.

ముఖ్యమంత్రి నేడు శాసనసభలో 6.14, 82.500 రూపాయలలో విద్యుచ్ఛక్తి ఎద్దలను ప్రవేశపెట్టారు.

వివిధ పథకాల అభివృద్ధిని గురించి వివరిస్తూ ముఖ్యమంత్రి నాగార్జున సాగరానికి అంతానికి కూడా 245 మెగావాట్లవరకు కొరత వుండగలదన్నారు.

విద్యుదుత్పాదక శక్తి నాగార్జున ప్రణాళిక ప్రారంభంలో 292 మెగావాట్లు కాగా, గత సంవత్సరం కొత్తగూడెం మొదటి దశలో అదనంగా 120 మెగావాట్ల ఉత్పత్తితో ఇది 412 మెగావాట్లకు పెరిగినట్టు ఆయన చెప్పారు

చతుర్థ ప్రణాళిక అంతానికి 1227 మెగావాట్ల విద్యుచ్ఛక్తి అవసరం కాగా, 982 మెగావాట్లవరకు మాత్రమే ఉత్పత్తి సాధ్యం అయ్యేటట్టున్నదని మొత్తంమీద ప్రణాళిక చివరకు 245 మెగావాట్ల కొరత వుండగలదని అన్నారు,

నాగార్జున ప్రణాళికలో విద్యుదుత్పత్తికి నిర్దేశించిన లక్ష్యం సాధనకు ప్రణాళికలో నిర్దేశించిన 170 కోట్ల రూపాయలు గాక అదనంగా మరి 70 కోట్లు అవసరమని అన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం ప్రాజెక్టు కార్యక్రమాన్ని గురించి పేర్కొంటూ, ఈ ప్రాజెక్టు పని ప్రారంభమైన నప్పటినుంచి కడపన మార్చి అరవై వరకు మొత్తం 14.30 కోట్ల రూపాయల సొమ్ము ఖర్చు అయిందని. మే నెల అరవై నాటికి సివిల్ పద్దుపై 65.81 లక్షలు ఖర్చు అయిందని ముఖ్యమంత్రి తెలిపారు.

వచ్చే సీజన్‌లో - అంటే నవంబరు నుంచి మరికొన్ని కార్యక్రమాలను ప్రారంభించడానికి సంకల్పించామని. కాలువ డాముల మధ్యగల ప్రాంతంలో నీటిని తోడి వేయడం. లోతైన కాల్వప్రాంతంలో పనిచేయడం త్రవ్వడం మున్నగు పనులు అప్పుడు మొదలు కాగలవని ఆయన వివరించారు.

పోచంపాడు, ఇప్పంపల్లి, ప్రాణహిత ఎగువ కృష్ణ కుంటల మున్నగు స్కీములు దర్యాప్తులో వున్నవని ముఖ్యమంత్రి తెలియజేశారు.

రామగుండం విద్యుత్కేంద్రం

రామగుండం ఉష్ణ విద్యుత్కేంద్రంలో 62.5 మెగావాట్ల అదనపు యూనిట్ వచ్చే సంవత్సరం డిసెంబరునుంచి పని చేయగలదని ఆయన చెప్పారు.

కొత్తగూడెం స్కీము తృతీయ పుట్టం కింద ఒక్కొక్కటి 110 మెగావాట్ల శక్తితో ఎర్పాటు కానున్న రెండు యూనిట్లు పనుల ప్రణాళిక ఆధారంగా ఉత్పత్తికి ప్రారంభించగలవని భావిస్తున్నట్టు ఆయనతెలిపారు.

గ్రామీణ విద్యుదీకరణ పథకాల గురించి ప్రస్తావిస్తూ ఈకార్యక్రమాలలో వ్యవసాయావసరాలకు ప్రాధాన్యమిచ్చినట్టు ముఖ్యమంత్రి తెలిపారు

ప్రస్తుతం అమలులోవున్న కార్యక్రమాలను పూర్తిచేసి. విద్యుచ్ఛక్తి సరఫరా పొందిన గ్రామాలలో పంపుసెట్లకు విద్యుచ్ఛక్తిని సమయానికే అందజేయాలని తీవ్రతరం చేయడానికి అవసరంగా కనీసం అరుకోట్ల రూపాయల సొమ్ము అవసరంకాగలదని ఆయన చెప్పారు.

సూయెజ్ కాల్వగుండా నౌకల ప్రయాణం

ఇంతలో సాధ్యంకాదని లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, జులై 11—

సూయజ్‌కాలువ తూర్పుఒడును ఇజ్రాయెల్‌దళాలు ఆక్రమించుకొని ఉన్నాయని, సూయజ్ కాల్వలో నౌకల రాకపోకలకు ప్రస్తుతం భద్రత లేదని నేడు లోకసభలో ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ తెలిపారు

సూయజ్ కాలువ మూసివేతపై లోకసభలో వేసిన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఈ కాల్వలో మునిగివున్న నౌకలను తొలగించేవరకు ఇక నౌకల రవాణాకు యోగ్యంగా వుండబోదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

తొలుత రవాణా, నౌక వ్యవహారాల మంత్రి డాక్టరు వి. కె. ఆర్. వి రావు మనదేశం సాలీనా ఏ మేరకు ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోనేది తెలిపారు. ఇజ్రాయెల్ ఈనాటి ఆక్రమణ చుకున్న సూయజ్ కాలువ తూర్పు ప్రాంతాన్ని అది ఖాళీచేయనంతవరకు సూయజ్‌లో మునిగివున్న నౌకలను ఈజిప్టు ప్రభుత్వం వెలికితీయ ఇష్టపడడం లేదని తెలిపారు.

సూయజ్ కాలువ నౌకల రవాణాను త్వరలో తెరవబడాలన్న భారత ప్రభుత్వ ఆకాంక్షను దృష్ట్యా అరబ్ రిపబ్లిక్ ఎదుగుతనని, కాని ఆ కాలువను తెరవడ పెక్కు ఇతర విషయాలపై ఆధారపడి వుంటుందని డాక్టరు రావు వివరించారు.

274 వందల టన్నుల కొన్నులను తీసుకొని వస్తున్న అమెరికా టాంకర్ నౌక సూయజ్ వద్ద ఆగివున్న అంశాన్ని డాక్టర్ రావు ప్రస్తావించారు.

భారత ఆహార కిష్టరల నిర్మాణంలో ప్రెసిడెంట్ నాసర్ ఎందుకు తొట్రుపడడం లేదు అని శ్రీ యశ్‌పాల్‌సింగ్ ప్రశ్నించారు

ప్రెసిడెంట్ నాసర్ భారత దేశానికి సహాయం చేయడం లేదని అనడం సరికాదని అరబ్ ఇజ్రాయెల్ యుద్ధంవల్ల ఈ కాలువ మూత పడిందని అందువల్ల ఇజ్రాయెల్ ఆక్రమాన్ని ఖాళీ చేయనిదే కాలువను తెరచే అవకాశం లేదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ వివరించారు.

వియన్నా, జులై 11— న్యూఢిల్లీ, టోక్యోలలో సహా అయిదు దేశాలలోని గ్రీక్ రాయబారులు రిటైరయినట్టు నిన్న రాత్రి గ్రీక్ రాజభవనం నుంచి ప్రకటన వెలువడింది.

ఈ రాయబారుల పేర్లు జాన్ ప్రాసాసిస్ (న్యూఢిల్లీ) నికొలాసి హాట్జివాసిలో (టోక్యో) జాన్‌కాలెరిస్ (ప్యారిస్) అలెగ్జిమోయాటిస్ సమితిలోని గ్రీస్ ప్రతినిధి. అంద్రిపాపాస్ (విదున్నా).

అసెంబ్లీలో ఛలోక్తులు

హైదరాబాద్ జులై 11— అన్నదాత మాధవరావు: వ్యాపారస్థులకు స్వీకరించిన వలసిన వారికి ఎప్పుడు పొడగించడం దేనికి?

వావిలాల: ఈ ప్రశ్న ఆర్ టి సికి సంబంధించినదనిగాని. ఎలెక్ట్రిసిటీబోర్డుకు సంబంధించినదనిగాని అనే ఎల్లపి, అసు పల్లపి ఎప్పుడు పొతుందంది?

పులిముచ్చయ్య: మార్కాపురం, ఎర గొండపాలెం తాలూకాలు పూర్వాలకు ధర్మంగా ఇచ్చినవని చెబుతారు.

ఈ జిల్లాకు రు. 12 కోట్ల ఎగుమతులు

త్వరలో భారత ప్రతినిధివర్గం కయిరో ప్రయాణం

కయిరో జులై 11— 12 కోట్ల రూపాయల విలువగల సరుకులను ఇక్కడ అరబ్ రిపబ్లిక్ ఎగుమతి చేసే విషయం ఒప్పందాలను చేసుకొనడానికి భారత వారి శాశ్వత ప్రతినిధివర్గం త్వరలో కయిరోకు వెళ్ళగలదు

బిక్యాంబర్ అవసరాలను గురించి చర్చించడానికి ఈ ప్రతినిధి వర్గాలు పంపడానికి భారత వాణిజ్య మంత్రి శ్రీ దినేశ్ సింగ్ అంగీకరించారు. తెనీవాకు వెళుతూ కయిరోలో ఆయన 24 గంటలు ఆగారు.

పతుపు ప్రణాళిక కాలంలో ఎగుమతులకు లక్షం వ్యయంతో మూడు కీలక కేంద్రాలను స్థాపించవలసినట్టు జులై 10 వ తేదీన ముంబాయి అనే ప్రదేశ్ ఆహార మంత్రి శ్రీ మధు ఆశర్ ప్రకటించారు

భూటాన్, సిక్కిం సరిహద్దులలో చైనా సేనల సంచలనం

బాన్కాక్, జులై 11 —

సిక్కిం భూటాన్ సరిహద్దుల సమీపానికి చైనా ప్రత్యేక పర్వత సైనిక దళం సమీకృతమై వున్నదని మాస్కో రేడియో ప్రసారాన్ని బట్టి తెలుస్తున్నది.

జపాన్ భాషలో వెలువడే సోవియెట్ న్యూస్ బులెటిన్‌లో మాస్కో రేడియో ప్రసారం చేసిన ఈ వార్తను ప్రచురించారు

ఈ సైనిక దళం పర్వతప్రాంతాలలో గెరిల్లా కార్యకలాపాలలో ప్రత్యేక సామర్థ్యం కలిగినట్టిదని నిన్న ఆ బులెటిన్‌లో వివరించాడు.

తుంగభద్ర రిజర్వాయర్ నుంచి ఆంధ్రకు రావలసిన నీటి వాటా

వెంటనే విడుదల చేయవలసిందిగా బోర్డు చైర్మన్‌కు రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసినట్టు అసెంబ్లీలో మంత్రి వెల్లడి

రిజర్వాయర్ మట్టం రోజుకు అడుగువంతున పెరుగుతున్నవట

("ఆంధ్రజ్యోతి" పత్రికవిధి) హైదరాబాద్, జులై 11—

రాష్ట్రంవాటా మూడువేల క్యూసెక్కుల నీటిని వెంటనే విడుదల చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తుంగభద్ర బోర్డు చైర్మన్‌కు విజ్ఞప్తిచేసింది.

సహకారశాఖమంత్రి శ్రీ విజయభాస్కర రెడ్డి కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానమిస్తూ నేడు సభలో ఈ విషయాన్ని తెలియజేశారు.

రాష్ట్రంవాటా మూడువేల క్యూసెక్కుల నీరు రావలసివున్నా, ఇంతవరకు ఒక వెయ్యి క్యూసెక్కుల నీరు మాత్రమే లభ్యమైనదని. ఇది ఇరిగేషన్ అవసరాలకు సరిపోదని మంత్రి చెప్పారు.

సూపరింటెండింగ్ ఇంజినీర్ కొన్నాళ్ళక్రితం తుంగభద్ర సూపరింటెండింగ్ ఇంజినీరితో, బోర్డు కార్యదర్శితోను సంప్రదించి జరిపారని ఆయన తెలియజేశారు

తర్వాత రిజర్వాయరులో నీటిమట్టం ప్రతిరోజు ఒక అడుగు వంతున పెరుగుతున్నందున మూడువేల క్యూసెక్కుల నీటిని వెంటనే విడుదల చేయాలని ఢిల్లీలోని బోర్డు చైర్మన్‌కు టెలిగ్రాం పంపడం జరిగిందని కూడా మంత్రి వివరించారు.

బోర్డు వెంటనే ఈ నీటిని విడుదల చేయగలదనే ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు.

అంతకు ముందు కాల్ అటెన్షన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన శ్రీయుతులు ఆర్. రాజగోపాలరెడ్డి, పూల సుబ్బయ్య, ఎస్. వి. నాగిరెడ్డి గారలు కె. వి. కృష్ణయ్య తగినంత నీరు లేకపోవడం వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి వివరించారు.

1967 జూలై 13 గురువారం
శ్రీ ప్లవంగనామ సంవత్సరి
ఆషాఢ శుద్ధ షష్ఠి
షష్ఠి: సా॥ 1.45 ఉత్తర: సా॥ 4.10
వర్జ్యం: రా॥ 11.50 నుంచి 1.28 వరకు

• • •

1967 జూలై 14 శుక్రవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సరి
ఆషాఢ శుద్ధ సప్తమి
సప్తమి: సా॥ 11.15 హస్త: సా॥ 2.27
వర్జ్యం: రా॥ 9.50 నుంచి 11.18 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

ఎందుకు సిగ్గుచేటు

మద్యనిషేధాన్ని రద్దుచేస్తున్నామని మధ్య ప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ కె. ఎల్. దూబే నిన్న తమ విధానసభలో ప్రకటించినప్పుడు ప్రతిపక్ష సభ్యులు "సిగుచేటు. సిగ్గుచేటు" అని ఎందుకు కేకలు వేయవలసి వచ్చిందో మాకు అర్థం కావడంలేదు. మద్యపాన నిషేధాన్ని క్రమానుగతంగా ప్రవేశపెట్టడం ఒక లక్ష్యంగా భారత రాజ్యాంగం పేర్కొంటున్న మాట నిజమే. కాని, ఈ నిషేధం పరిష్కరించిన సమస్యల కంటె కల్పించినవే అధికంగా లేవా?

మద్యపానం పాపహేతువన్న విశ్వాసంతో దాన్ని నిషేధించాలని మన రాజ్యాంగం చెప్పలేదు; ప్రజారోగ్య రక్షణ దృష్టి నుంచి ఆ చర్యను అది నిర్దేశించింది కేవలం ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెటుకొన్నపక్షంలో మద్య నిషేధం వల్ల మేలుకంటె కీడు హెచ్చుగా కలగడం లేదా? త్రాగుడుకు అలవాటు పడినవారు ఇదివరలో మంచి కల్లు, మంచి సారా త్రాగుతూ వుండేవారు. చాటుమాటుగా తయారుచేసిన కల్తీ సరుకు తప్ప ఇప్పుడు వారికి దొరకడం లేదు ఇందువల్ల వారి ఆరోగ్యం ప్రస్తుతం మరింత త్వరగా, మరింత హెచ్చుగా చెడిపోతున్నది.

ఇదివరలో వారు ఏ కల్లు పాకలోనో, సారా కొట్టులోనో త్రాగుడుకోసం చేరుతూ వుండేవారు. అందువల్ల త్రాగుడు వ్యసనం వారికే పరిమితమై వుండేది ఇంటిలోనే త్రాగడం పెరిగిపోయే సరికి ఇంటిలోని తక్కినవారు త్రాగుడుకు అలవాటుపడగల ప్రమాదం పెరుగుతున్నది.

ఇళలోనే సారా బట్టీలను పెట్టడం పెచ్చు పెరిగిన తర్వాత తల్లి పిల్లలు కూడా "ఇంటిలో తయారైన సరుకును ఎందుకు కాస్త రుచి చూడరాదు?" అనే ప్రలోభానికి లోనౌతున్న సూచనలు విశేషంగా కానవస్తున్నాయి.

నిషేధం తర్వాత మద్యపానం మొత్తంపై పెరిగిందే తప్ప తగ్గలేదేమో! ఈ విషయమై భిన్నాభిప్రాయాలకు అస్కారం లేకపోలేదు కాని, మద్యనిషేధ విధానం కారణంగా అవినీతి పెచ్చు పెరిగినదనడం సందేహానికి తావు లేని విషయం; ప్రభుత్వం పట్ల దాని శాసనాల పట్ల భయభక్తులు తగ్గినవనడం కూడా ఇట్టి విషయమే.

మామూళ్ళకు ముడుపులకు, లంచపందాలకు అలవాటుపడిన మన దేశంలో మద్యనిషేధం ఎంత అవినీతికి దారితీసిందో మేము వివరించనక్కరలేదు. పోలీసు, ప్రొహిబిషన్ శాఖలకు చెందిన సిబ్బంది మాట విడిచిపెట్టండి; మద్యపాననిషేధ శాఖకు మంత్రులుగా పని చేసినవారిలోనే కొందరు అవినీతికి పాల్పడినట్లు కొన్ని లక్షలను మూటకట్టినట్లు ఎన్ని పుకారులు పుట్టలేదు? ఎంత గగ్గోలు పుటలేదు?

చట్టానికి విరుద్ధంగా ఊరూర సారా బట్టీలను పెడుతుండగా, వాడివాడలో కల్లు ముంతల అమ్మకం జరుగుతుండగా, చట్టంపట్ల భయభక్తులు ఎలా మిగులుతాయి? దేశంలో అరాజకత్వం పెరగడానికి మద్యనిషేధం వరకు నిషేధం మొదలైన చట్టాలు - గట్టిగా అమలుజరపడానికి వీలులేని చట్టాలు - ప్రభుత్వం పట్ల, దాని శాసనాలపట్ల భయభక్తులను చంపివేయడమే ఒక ముఖ్యకారణం.

మద్యనిషేధ విధానం ఎన్నడో విఫలమైపోయినట్లు మనకు తెలుసు; మన ప్రభుత్వాలకు తెలుసు అయినా, గాంధీజీపట్ల భక్తితోనో, రాజ్యాంగ విధానంపట్ల గౌరవంతోనో ఒక సంస్కరణను మనం సాధిస్తున్నామన్న నటనవల్ల ఒక జాతిగానే మనం నైతిక పతనాన్ని చెందుతున్నాము తక్కిన కారణాలన్నిటిని విడిచిపుచ్చినా, ఈ ఒక్క దాన్ని ఉపలక్షించి, మద్యనిషేధం నటనకు మనం స్వస్తి చెప్పాలి.

మధ్యప్రదేశ్ ప్రభుత్వం - అది కాంగ్రెసు ప్రభుత్వమైనా - ప్రతిష్ఠకు పెనగులాడక, ధైర్యంగా మద్యపాన నిషేధాన్ని రద్దు చేసినందుకు దాన్ని అభినందించడానికి మారుగా ప్రతిపక్షాలవారు నిరసించడం ఎందువల్ల జరిగిందో నిజంగానే మాకు అర్థం కావడంలేదు తాము ప్రతిపక్షానికి చెందినవారైనందున ప్రభుత్వం ఏమిచేసినా నిరసించాలన్న సమ్మకంతోనే వారు ఈ పని చేశారా?

మరికొన్ని రాష్ట్ర ప్రభుత్వాలవలె మద్య నిషేధాన్ని సడలిస్తున్నామని, లేదా, నీరా పర్మిటను మరింత ధారాళంగా మంజూరు చేస్తున్నామని దొంకతిరుగుడు పద్ధతులను అనుసరించక, ప్రస్తుతం మద నిషేధం అమలులోగల ప్రాంతాలలో దాన్ని పూర్తిగా రద్దు చేస్తున్నామని కేరళవలె మధ్య ప్రదేశ్ ప్రభుత్వం కూడా స్పష్టంగా ప్రకటించడం హర్షించదగు విషయం. అయితే, రాష్ట్ర ప్రభుత్వాదాయాన్ని పెంచుకొనడం కోసం తాము ఈ నిర్ణయాన్ని చేసినట్టు చెప్పడాన్ని మాత్రం మేము హర్షించలేము. ఇందుకు మారుగా మద్యపాననిషేధం విఫలమైపోయినందున దానికి స్వస్తి చెబుతున్నట్టు ప్రకటించడం సమంజసంగా వుండేది.

కాంగో కల్లోలం

కాంగోకు కల్లోలం కొత్తకాదు. కల్లోలాల మధ్యనే అది పుట్టిందనడం అత్యుక్తి కానేరదు బెల్జియన్ సామ్రాజ్యవాదులు 1960 జూన్‌లో దానినుంచి వైదొలగినప్పుడు కల్లోలం ప్రారంభమైనది. ముందు వర్గ కలహాలు, ఆ పిమ్మట కటాంగా వేర్పాటు, విదేప సమితి సేనలతో షోంబే పోరాటం, అటు తరువాత లుమంబా హత్య, అనంతరం షోంబే లొంగుబాటు. స్పెయిన్‌లో అతని ప్రవాసం తరువాత ప్రధాని పదవి. పిమ్మట షోంబే, కసవుబులకు ఉద్వాసన, మొబుటుచే సర్వాధికారాల స్వీకారం.....

గత ఏడు సంవత్సరాలలో శాంతి భద్రతలకు పట్టుమని ఏడాదిపాటైనా కాంగో రిపబ్లిక్ నోచుకోలేదు ఇందుకు కారణం-దాన్ని దెబ్బయి అయిదు సంవత్సరాలపాటు పాలించి, అన్ని విధాల పీల్చి పిప్పి చేసిన బెల్జియన్ సామ్రాజ్యవాదులు 1960లో దాన్ని మనస్ఫూర్తిగా వదిలిపెటకపోవడమే; వారి భ్రమలు. తీరిని ఆశలు కాంగోలోని ఖనిజ సంపదపై వుండడమే.

కాంగోలోని అమూల్య ఖనిజ సంపదను కొల్లగొట్టడానికి బెల్జియన్‌లు "యూనియన్ మినైర్" అనే సంస్థను స్థాపించారు, ఆ సంస్థతో బెల్జియన్ సామ్రాజ వాదుల మిత్రుడైన షోంబేకు సంబంధం వున్నది. కాంగో నుంచి తాము వైదొలగిన, అతడు అధికారంలో వుంటే అతడి ఆసరాతో కాంగోలోని రాగి గనులను కొల్లగొట్టవచు నని బెల్జియన్‌లు ఆశపడ్డారు. అందువల్లనే, కటాంగా వేర్పాటుకు షోంబే చేసిన ప్రయత్నాన్ని బెల్జియన్‌లు సమర్థించడమైనా; ఇప్పుడు తిరిగి అతడు అధికారానికి రావడానికి కాంగోలో కల్లోలం సృష్టించడమైనా.

ఇప్పటి కాంగో ప్రెసిడెంట్ మొబుటు నియంతవలె వర్తిస్తూ వుండవచ్చు; అతడు కాంగోలో పోలీసు రాజ్యమే స్థాపించి వుండవచ్చు; దౌర్జన్యాలకు, అకృత్యాలకు అతడు వెనుదీసేవాడు కాకపోవచ్చు అయినా, అతడి హయాంలో కాంగోలో ఒక విధమైన సుస్థిరత ఏర్పడిందని అంగీకరించక తప్పదు.

అయితే, కాంగోలో సుస్థిరత దాని ఖనిజ సంపదపై కన్నువేసిన కొన్ని పాశ్చాత్య రాజ్యాలకు గిట్టదు అందువల్ల, అవి కిరాయి సైనికులను పంపి, తమ సైన్యంలో కల్లోలం సృష్టించడానికి, మొబుటు ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కుట్ర పన్నినవని ఈ కుట్రలో బెల్జియం, పోర్చుగల్, ఫ్రాన్సు, స్పెయిన్‌లు భాగస్వాములని కాంగో ఆరోపిస్తున్నది

కాంగో ఆంతరంగిక వ్యవహారాలలో వ్రేలు పెట్టవద్దని, అక్కడికి కిరాయి సైనికులను పంపవలదని, అలాంటి చర్యలలో తమ పౌరులు పాల్గొనకుండా చూడాలని అన్ని రాజ్యాలను కోరుతూ ఇండియా, ఇథియోపియా, మాలి, నైజీరియాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని భద్రతా సంఘం మొన్న ఏకగ్రీవంగా ఆమోదించడాన్నిబట్టి అది కాంగో ప్రభుత్వం ఆరోపణలను పరోక్షంగా అంగీకరించినదే

కాంగోలో ఎలాంటి ప్రభుత్వం వుండాలో నిర్ణయించుకునే హక్కు అక్కడి ప్రజలదే కాగా, కాంగోలో ఏ ప్రభుత్వం అధికారంలో వున్నా అక్కడ శాంతి భద్రతలకు, సుస్థిరతకు భంగం రాకుండా చూడ్డం సమితి కర్తవ్యం. మరి, ఈ సందర్భంలో తన తీర్మానాన్ని ఉల్లంఘించి కాంగోలో కల్లోలం రెచ్చగొట్టే రాజ్యాలపై తీవ్ర చర్య గైకొనడం కూడా సమితి కర్తవ్యమే కాగలదు.

షేక్‌అబ్దుల్లాపై అయూబ్ పెట్టుకున్న ఆశలు

పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ చేసిన రేడియో ప్రసంగ ప్రసారాలు ప్రాయాన్ని తప్పుదోవ పట్టించడానికి, ఇండియా ప్రయత్నంగా వుండడానికి వుద్దేశ్యమైనవి. ఇదివరకు చేసిన ప్రసంగాలకు విరుద్ధంగా ఆయన ఈసారి తాము ఇండియాతో శాంతియుతంగా జీవించగోరుతున్నట్టు ధ్వనించాడు. ఒక పొరుగుదేశం వత్తాసుతో పాకిస్తాన్ తనను నాశనం చేయడానికి యత్నిస్తున్నదన్న ఇండియా భయ సందేహాలు నిర్హేతుకమైనవని అయన అన్నాడు.

అయితే, ఈ ప్రసంగం కేవలం "శాంతిగీతం" అని అనడానికి వీలులేదు. ఎందుకంటే, ఇండియా పట్ల పాకిస్తాన్ మౌలిక వైఖరిలో మార్పు వున్నట్టు అది ఎక్కడా మాదించలేదు. పాకిస్తాన్ మాటలకు, చేతలకు పొంతనం కనిపించదు. ఇండియాతో ఉద్రిక్త పరిస్థితి కొనసాగించాలని అయూబ్ కృత నిశ్చయుడై వున్నాడు.

పాకిస్తాన్‌లో వర్షంతో ఏర్పడిన ప్రతికూలతను తొలగించి, దానితో జరిగే సంభాషణలకు ఇండియా ప్రయత్నం చేసిన కృషివల్ప్రదం కాలేదు. ఇంతలో పాక్ దళాలు జరిగితే, వాటిలో ఏ సమస్యనైనా తీసుకురావడానికి ఇండియా అంగీకరించింది. అయినా హేతుబద్ధంగా వ్యవహరించడానికి ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నిరాకరిస్తున్నాడు. అలాంటి తర్కాలు కాశ్మీర్ విషయంలో అర్థవంతంగా వుండాలనియన ఏదేశాంగమంత్రి చిలకపలుకులు వల్లిస్తున్నాడు. దళాలు ప్రారంభం కావడానికి ముందు కాశ్మీర్‌ను తనకు అప్పజెప్పాలని పాకిస్తాన్ వుద్దేశ్యం కాబోలు!

దురదృష్టవశాత్తు ఈ సందర్భంలో తాష్కెంట్ సమావేశంలో కోసిగిన్ యిచ్చిన స్నేహపూర్వకమైన సలహాలను, ఆ తరువాత జరిగిన సమావేశాలలో సర్దార్ స్వర్ణసింగ్ చేసిన సూచనలను పాకిస్తాన్ నిర్మరిస్తున్నది. ఎద్దెమిది సంవత్సరాల నుంచి వున్న ఈ సమస్య ఒక్క రోజులో పరిష్కారం కాగలదని తాను ఆశించడంలేదని శ్రీ కోసిగిన్ అయూబ్‌తో చెప్పాడు. కాశ్మీర్ సమస్యాపరిష్కారానికి సూచనలు చేయకలసింది పాకిస్తానే గాని ఇండియా కాదని స్వర్ణసింగ్ పాక్ విదేశాంగ మంత్రికి స్పష్టం చేశాడు. ఇండియాకు సంబంధించినంతవరకు కాశ్మీర్ దానిలో అభిన్నభాగం. ఎంత కష్టపడి అయినా సరే దాన్ని ఇండియా కాపాడుకుంటుంది. ఈ విషయంలో తిరుగులేదు.

పాకిస్తాన్ రెండు నాల్కల వైఖరి

అప్పనిస్తాన్ విషయంలో తాను అనుసరిస్తున్న వైఖరిని పాకిస్తాన్ మరచిపోతున్నది. తమ రెండు దేశాలమధ్య సంబంధాలు మెరుగుపడితేనేగాని పక్తూనిస్తాన్ సమస్యను గురించి తాము ఆలోచించలేమని పాకిస్తాన్ అప్ఘనిస్తాన్‌తో అనేకసార్లు చెప్పింది.

కాగా, కాశ్మీర్ విషయంలో తన అదృష్టాన్ని మూడవసారి పరీక్షించుకొనడానికి పాకిస్తాన్ ఇప్పుడు పెద్దఎత్తున సైనిక సన్నాహాలు చేస్తున్నది. కాబట్టి, తాము రక్షణవ్యయంలో ఏడుకోట్ల రూపాయలు తగ్గించుకున్నామని అయూబ్ తన రేడియో ప్రసంగంలో పదే పదే చెప్పుకున్నంత మాత్రాన ఎవ్వరూ మోసపోరు. చైనానుంచి పాకిస్తాన్ సంపాదించిన సైనికసామగ్రి ప్రస్తుతి పాక్ బడ్జెట్టులో ఎక్కడా లేదు. చైనానుంచి అది 250 టాంకులు. 115 మిగ్ విమానాలను సంపాదించింది. ఇప్పటికీ చైనానుంచి సహాయం పొందుతూనే వున్నది. పోతే పోనీ అరేబియా, ఇరాన్ వంటి దేశాలనుంచి తాను నగదు, వస్తు రూపంలో పొందుకున్న సహాయాన్ని పాకిస్తాన్ ఎక్కడా ప్రస్తావించదు.

ప్రస్తుతం ఢిల్లీకి చేరిన సమాచారం ప్రకారం ఇండియాపై మరొక దాడికి పాకిస్తాన్ సన్నాహాలు చేస్తున్నది. 1965 నాటి సంఘర్షణలో తాను పొందిన నష్టాలను అది కూడదీసుకున్నది. అంతే

శ్రీ
ఇంద్రజిత్

కాక, మరి నాలుగు దివిజన్ల సైన్యాన్ని విస్తరించుకున్నది. ఈ సైన్యాన్ని యుద్ధానికి సిద్ధంగా వుంచింది కూడా. చైనా నుంచి మరొక రెండు వందల టాంకులు. మూడు మిగ్ విమానాలకోసం అది ఇప్పుడు నిరీక్షిస్తున్నది. దానికి ఇప్పుడు సర్వసన్నద్ధమైన రెండు దివిజన్ల సేన వుంది. మొన్నటి యుద్ధంలో ఇండియా తలచుకుంటే పశ్చిమపాకిస్తాన్ లాహోర్, సియాల్‌కోటల రక్షణను అది ఇప్పుడు వదిలివేసి కొంది. పేలకొంది ముజాహిద్‌లకు గెరిల్లా యుద్ధంలో శిక్షణ నిచ్చింది.

ఇండియా తన కాలాన్ని వృథాచేయడం లేదని, తాము దానితో ముఖాముఖి యుద్ధంలో గెలవలేమని అయూబ్ గుర్తించాడు. అందువల్ల, తాను త్వరలో చేయబోయే సాహసానికి చైనా తో డ్రామాను సంపాదించాలని అయన శక్తికొంది కృషి చేస్తున్నాడు. 1962లో చైనా దాడిచేసినప్పుడే తానుకూడా ఇండియాపై ఒకదెబ్బ తీసివుంటే బాగుండేదని, ఆ అవకాశం పోయిందని అయన ఇప్పుడు బాధ పడుతున్నాడు. 1965 లో చైనీయులు తనకు సహాయంగా రానందుకు అయనకు అసంతృప్తిగా వుంది ఈసారి అయన ఏ విషయాన్ని పరిస్థితులను వదలిపెట్టదలచలేదు. ఇండియా, చైనాల మధ్య తిరిగి సంఘర్షణ జరిగేటట్టు చేసి, అప్పుడు తానుకూడా రంగంలోకి వురికి కాశ్మీర్‌ను కాజెయ్యాలని అయన సన్నాహం. ఇటీవల పీకింగ్‌లో ఇండియా దౌత్య ప్రతినిధులపై జరిగిన అత్యాచారాలకు పాకిస్తాన్ ప్రోత్సాహంలేదని అనలేము.

మూడు వారాలకు మన దౌత్య ప్రతినిధులపై చైనీయులు అత్యాచారాలు జరపుతారనగా పాకిస్తాన్ పత్రికలు ఒకవార్తను ప్రచురించాయి. చైనీయుల అభిమానాన్ని సంపాదించుకొనడానికి పీకింగ్‌లోని భారతీయులు పాకిస్తానీలవలె నటిస్తున్నారని ఈవార్త సారాంశం. భారతీయ దౌత్యకార్యాలయానికి చెందిన సామాన్య ఉద్యోగులేకాక ఇండియా బార్డర్ ఆఫైర్స్ కూడా జిన్నా టోపీ ధరిస్తున్నారని ఈ పత్రికలు వ్రాశాయి, పాకిస్తాన్ పత్రికలు అందిచ్చిన ఈ కల్పిత వార్త చైనాకు ఎంతో ఉపయోగించింది. ఒక మిత్రదేశం పౌరులవలె వేషం ధరించి శ్రీ రమానాథ్ గూరవారి నర్సంలో పాల్గొంటున్నదని పీకింగ్ ఇండియాకు పంపిన అపమృతి పత్రంలో పేర్కొన్నది.

ఇండియా వ్యతిరేక చర్యలు

ఇదే సమయంలో చైనా పట్ల తన అభ్యాసానురాగాన్ని ప్రదర్శించడానికి ఢిల్లీలోని పాక్ హైకమిషనర్, ఢాకాలోని పాక్ ఉద్యోగులు, పీకింగ్‌లోని పాకిస్తాన్ పౌరులు ఎంతగానో ప్రయత్నిస్తున్నారు. ఇండియాలో విధ్వంస చర్యలు సాగించినందుకు బహిష్కరించబడిన ఒక చైనీస్ ఉద్యోగి గౌరవార్థం చైనీస్ దౌత్యకార్యాలయం చేసిన పందుకు ఢిల్లీలోని పాక్ హైకమిషనర్ హాజరైనాడు ఢాకాలో దీనాచైనా ఉద్యోగికి పాక్ పౌరులు బహిరంగమైన స్వాగతమిచ్చారు. పీకింగ్‌లో ఇండియాకు వ్యతిరేకంగా జరిగిన పెద్ద ప్రదర్శనలో పాక్ పౌరులు కూడా పాల్గొన్నారు.

కాశ్మీర్ విషయంలో అరబ్ రాజ్యాల నైతిక సహాయాన్ని పొందడానికి పాకిస్తాన్ మత రత్యాన్ని వుపయోగిస్తున్నది. అయితే, ఇజ్రాయెల్‌తో పోరాటంలో అరబ్ దేశాలకు ఇండియా సమర్థన పాకిస్తాన్ నడిని కొంచెం క్లిష్టం చేసింది. అయితే, అరబ్ దేశాలను విమర్శిస్తూ, ఇజ్రాయెల్‌ను సమర్థిస్తూ ఇండియాలోని ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ప్రకటనలను, వ తికలు వ్రాస్తున్న సంపాదకీయాలను గురించి అరబ్ దేశాలలో పాకిస్తాన్ విపరీతంగా ప్రచారం చేస్తున్నది. దీనితో సంతృప్తి పడకుండా ఇండియాను గురించి ఇతరత్రా దుష్ప్రచారం చేయడానికి పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నది. ఈ సందర్భంలో పాక్ వార్తా సంస్థలు ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. ఇండియాలోను, ఇజ్రాయెల్‌లోను వున్న ఏ ఎమ్ బాంబులు, ఒరెగాన్ విమానాలు, మిస్టరీ విమానాల విడిభాగాలను ఫ్రాన్సు నుంచి సంపాదించడానికి ఢిల్లీలో ఇజ్రాయెల్‌కు చెందిన సైనిక ప్రతినిధి వరంతో రహస్య చర్చలు జరుగుతున్నవని ఒక పాక్ వార్తాసంస్థ పేర్కొన్నది.

పోతే, పాకిస్తాన్‌లో అయూబ్‌ఖాన్ పరిస్థితి ఏమిటి? ఇండో - పాక్ సంఘర్షణ తరువాత

రాజకుటుంబ సభ్యులకు నెలకు 27 పైసల భత్యం

భువనేశ్వర్, జూలై 12.- ఒరిస్సాలోని కొందరు మాజీ సంస్థానాధిపతుల కుటుంబ సభ్యులకు రాజభరణం కింద నెలకు ఇరవై ఏడు పైసల చొప్పున చెల్లిస్తున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ తెలియజేశారు.

మాజీ సంస్థానాధిపతుల కుటుంబ సభ్యులకు చెల్లిస్తున్న అలవెన్సును రద్దు చేయాలన్న ప్రతిపాదనపై అసెంబ్లీలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ కొందరు రాజ కుటుంబ సభ్యులు నెలకు యాభై పైసలను భత్యంగా పొందుతున్నారని, ఈ గడ్డు రోజులలో వారు ఈ డబ్బు పెట్టి ఏ ఉప్పో కొనుక్కోంటూ వుండవచ్చునని శ్రీ సింగ్‌దేవ్ అన్నాడు.

ఇటి అలవెన్సులను రద్దు చేయాలనడంలో న్యాయం కానరావడం లేదని ఆయన వ్యాఖ్యానించాడు.

ఆయన ఎలుకుబడి క్షీణించినదనడం నిస్సందేహం. అయితే, ఇప్పుడాయన వుంజూరున్నాడు. ఒక ప్రక్క ప్రజలు విమర్శిస్తున్నప్పటికీ అయన కుమారుడు గౌహర్ అయూబ్ డబ్బు విపరీతంగా సంపాదిస్తూనే వున్నాడు. అంతరంగిక సమస్యలపై కొన్ని ప్రతికూలతలు అందోళన చేస్తున్నాయి. అయితే, కాశ్మీర్, ఇండియా సమస్యలపై మాత్రం ఈ పార్టీలన్నింటిమధ్య సంపూర్ణమైన సమైక్యం కానవస్తున్నది. దీనికి, లోగడ ప్రదర్శించిన కొన్ని ప్రకాస్వామిక పోకడలను కూడా అయూబ్ తొలగించాడు.

అయూబ్ ఆశాభంగం

ఇండియాతో సంబంధాలను యథాస్థితికి తీసుకురావడం ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌కు యిష్టంలేదు. అయ్యయిక స్థితిని రద్దు చేయకుండా వుండడానికి. షేక్ అబ్దుల్లాను కనీసం వచ్చే అక్టోబర్ 1వ తేదీ వరకైనా నిర్బంధంలో వుంచడానికి ఇండియా ప్రభుత్వం చేసిన నిర్ణయంవల్ల అయన అందోళనలు కొన్ని తారుమారైనాయి. జూలై ఒకటవ తేదీన అబ్దుల్లా విడుదల అవుతాడని, అయన కాశ్మీర్ లోయకు తిరిగివస్తాడని పాకిస్తాన్ ఆశలుపెట్టుకున్నది. అబ్దుల్లా విడుదల కానే అయన కాశ్మీర్ లోయలో మత తత్వాన్ని రెచ్చగొట్టగలడని, అప్పుడు తాను కాశ్మీర్‌పై దాడి చేయవచ్చునని పాకిస్తాన్ ఎంతో ఆశించింది. కాశ్మీర్ అంతా ఇప్పుడు వంటచేరువుంటాయి కాబట్టి, వాటివాటున దాక్కుని, కాశ్మీర్‌లో అక్రమంగా ప్రవేశించడానికి ఇది మంచి సమయం.

అదృష్టవశాత్తు ఈ సమయంలో ఢిల్లీ చాలా హేతుబద్ధంగా వ్యవహరిస్తున్నది. అది ఎలాటి బంధ సిద్ధాంతాలకు లొంగి వ్యవహరించడం లేదు. షేక్ అబ్దుల్లాను కాలవియతిలేకుండా జైలులో వుంచడం దానికి ఇష్టంలేదు. షేక్ అబ్దుల్లాను విడుదలచేయాలని 70 మంది ఎమ్ పిలు చేసిన విజ్ఞప్తిని మన్నించాలని దానికివుంది. కాని, పాకిస్తాన్ రాయబార కార్యాలయం సహాయంతో అతడు లోగడ ఆస్ట్రేలియాలో చావన్-లైవి కలుసుకున్న సంగతిని ఇండియా ప్రభుత్వం మరువలేకుండా వుంది. ఈ సమావేశానంతరమే కాశ్మీర్‌కు స్వయం నిర్ణయాధికార మివ్వాలని పీకింగ్ మాట్లాడుతున్నది. ఏదో దురుద్దేశ్యంతోనే చైనా, పాకిస్తాన్‌ల వ్యవహరిస్తున్న వనడంలో సందేహంలేదు. కారణం లేకుండానక్షలిబారీలో మావోయిజం తలయెత్తి వుండదు అంతరంగిక శత్రువుతో పోరాడుతూ ఇండియా ప్రభుత్వం బాహ్య శత్రువు ప్రమాదాన్ని విస్మరించదు.

నక్షల్‌బారి ప్రాంతంలో పోలీసుల దాడులు

ఒక గ్రామంలో 70 మంది తీవ్రవాదుల అరెస్టు

పెద్ద మొత్తంలో ఈటెలు, విల్లంబులు స్వాధీనం

కలకత్తా, జూలై 12—

నక్షల్‌బారీ ప్రాంతంలో తీవ్రవాదులకు ముఖ్య స్థావరమైన హతిగీషా గ్రామంపై పోలీసులు ఆకస్మికంగా దాడిజరిపి, ఇటీవల సంఘటనలతో సంబంధంవున్న 70 మందిని నేడు అరెస్టు చేశారు.

ఈ దాడి సందర్భంలో పెద్దమొత్తంలో కల్లంబులు, ఈటెలు, ఒక లోడ్‌స్పీకర్ పోలీసులు స్వాధీనం చేసుకొన్నారని పశ్చిమ బెంగాల్ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ నేటి ఉదయం ఇక్కడ విలేకరులతో చెప్పారు

గ్రామస్థులు పోలీసులను విరోధించలేదని అందువల్ల పోలీసులు బలప్రయోగానికి దిగవలసిన పరిస్థితి కూడా ఏర్పడలేదని అయన చెప్పాడు.

తీవ్రవాదుల స్థావరాలలోనికి పోలీసుల ప్రవేశం

సిలిగురి, జూలై 12 — నక్షల్‌బారీ ప్రాంతంలో తీవ్రవాదులకు బలమైన స్థావరాలలోనికి మొట్టమొదటిసారిగా నిన్న పోలీసులు ప్రవేశించి, రెండు శిబిరాలను నెలకొల్పారు.

నక్షల్‌బారీ పోలీసు స్టేషన్ క్రింద గల మజీరామ్ జోట్‌లో ఒక శిబిరాన్ని, జరిదారా పోలీసు స్టేషన్ ఇలాకా కింద గల రైమతిలో మరొక దానిని నెలకొల్పారు.

ఈ రెండు స్థానాలు తూర్పు నేపాల్‌కు సరిహద్దులో వున్నవి.

ఈ రెండు శిబిరాలతో కలిసి, ఈ ప్రాంతంలో నెలకొల్పిన పోలీసు శిబిరాల సంఖ్య మొత్తం పది.

నిన్న పోలీసులు "రూట్ మార్చ్" జరగలేదు. ఎట్టి సంఘటనలు జరిగినట్టు వార్తలు కూడా రాలేదు.

ముఖ్యమంత్రి ప్రకటన

కలకత్తా, జూలై 12— సిలిగురి సబ్‌డివిజన్‌లో రైతు సెస్సులు, లేకుండా విల్లంబులు ఈటెలు ధరించడాన్ని, ఆ ప్రాంతంలో ఆయుధాల రవాణాను నిషేధిస్తూ కేంద్రం చేసిన ఉత్తర్వులు రాష్ట్రం వ్యవహారాలలో జోక్యం చేసుకోవడమనే విషయాన్ని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ నిన్న తిరస్కరించాడు.

కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులవల్ల, ఈ పరిస్థితి విపరీతంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారాలు విస్తరించాయని శ్రీ ముఖర్జీ అన్నారు.

మార్క్సిస్టులపై ఎస్.ఎస్.పి., పి.ఎస్.పి. నాయకుల విమర్శ

సిలిగురి, జూలై 12— రైతు ఉద్యమం పేరుతో పశ్చిమబెంగాల్‌లోని నక్షల్‌బారీతో సహా దేశంలోని పెక్కు ప్రాంతాలలో కల్లోలం సృష్టిస్తున్నందుకు మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీని సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషి, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీ ఎస్. పి. గ్రూపు నాయకుడు శ్రీ ఎస్. ఎన్. ద్వివేది తీవ్రంగా విమర్శించారు.

మార్క్సిస్టుల "విద్రోహ" కార్యకలాపాలను సమర్థించలేని ఎదుర్కొనాలని వీరు ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

నక్షల్‌బారీ పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికి ఇక్కడకు వచ్చిన ఈ నాయకులు ఇక్కడ ఒక సభలో ప్రసంగించారు.

నక్షల్‌బారీ సంఘటనలపై పీకింగ్ రేడియో వింత వ్యాఖ్య

హాంకాంగ్, జూలై 12 - "డార్జిలింగ్‌లోని రైతుల పాయుధ పోరాటాన్ని" అణచివేయడానికి ఇండియా ప్రభుత్వం దమననీతిని అవలంబిస్తున్నదని పీకింగ్ ఆరోపించినది.

నక్షల్‌బారీ సంఘటనలు రాజకీయమైన వని, ఇవి ఎంతమాత్రం భూ సమస్యకు సంబంధించినవి కావని పీకింగ్ రేడియో పేర్కొన్నది.

భూమి సంస్కరణ విధానాన్ని ఆ రేడియో విమర్శించినది.

భారత కమ్యూనిస్టు పార్టీలోని విప్లవకారులు కుక్క కాటుకు చెప్పుదెబ్బ" విధానాన్ని అవలంబిస్తున్నట్టు ఆ రేడియో పేర్కొన్నది.

నక్షల్‌బారి వెనుక చైనా అదృశ్య హస్తం

న్యూఢిల్లీ, జూలై 12 — నక్షల్‌బారీలో చైనా ఆసక్తి చూపుతున్నదని చెప్పడానికి వార్తలు విషయంలో "అవసరమైనంతగా రూఢత" చర్యలు గైకొంటున్నట్టు హోం మంత్రి శ్రీ చావన్ నేడు లోక సభలో ఒక ప్రశ్నకు ప్రత్యుత్తర మిస్తూ తెలియజేశారు.

"నక్షల్‌బారి కల్లోలం" వెనుక చైనా, మరికొన్ని ఇతర విదేశాల ప్రమేయం కలదని వచ్చేవార్తలనుగురించి దర్యాప్తు చేయడానికి తీసుకొన్న చర్యలను గురించి శ్రీ రామ్ కిషన్ గుప్తా ప్రశ్నించారు.

ఈ ప్రశ్నకు వ్రాత పూర్వకమైన సమాధానమిస్తూ శ్రీ చావన్ నక్షల్‌బారీ ప్రాంతంలో తీవ్రవాదుల కార్యకలాపాలపట్ల చైనీయులు మిక్కిలి ఆసక్తి చూపరిస్తున్నారని తెలియ జేశారు.

నక్షల్‌బారీలో "సాయుధ పోరాటాన్ని" సమర్థిస్తూ ఇటీవల పీకింగ్ రేడియో చేస్తున్న ప్రసారాలు, నిన్నటి వార్తా సంస్థ అందజేస్తున్న వార్తలు, జూలై అయిదవ తేదీన "పీపుల్స్ డెయిలీ"లో "ఇండియాలో వసంత మేఘగర్జన" పేరుతో వ్రాసిన సంపాదకీయం ఈవిషయాన్ని రుజువు చేస్తున్నట్టు అయన తెలియజేశారు.

ఉపరాష్ట్రపతి శ్రీ గిరి

బొంబాయి, జూలై 12 — ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి రేపు నుంచి నేటి ఉదయం ప్రత్యేక విమానంలో ఇక్కడికివచ్చారు.

అయనకుటుంబాంతర్గత విమానాశ్రయంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, స్పీకర్ శ్రీ టి. ఎన్. భర్దే, వర్కర్ శ్రీ ఇస్మాయిల్ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

వాణిజ్య, పారిశ్రామిక మండలుల ప్రాంతీయ సమావేశం

శ్రీ మురార్జీచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, జూలై 12— దక్షిణ భారతంలోని వాణిజ్య, పారిశ్రామిక మండలుల ప్రా

నదీజలాల వివాదం పరిష్కరించకపోతే వచ్చే పార్లమెంటుకు హాజరుకాబోరట

లోకసభలో మైసూరు కాంగ్రెసు సభ్యుల బెదరింపు: సుప్రీం కోర్టులో రిట్ వేయగలమని హెచ్చరిక

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మూడుకోట్ల 30 లక్షల ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యాలు పెరిగినట్టు లోకసభలో డాక్టరు కె. ఎల్. రావు వివరణ

న్యూఢిల్లీ జులై 10—

కృష్ణా గోదావరి నదీ జలాల వివాదం గనుక సత్వరమే పరిష్కరింపబడకపోతే తాను పార్లమెంటులోని తన ఇతర సహచరులు వచ్చే పార్లమెంటు సమావేశానికి హాజరు కాబోమని నేడు లోకసభలో మైసూరు కాంగ్రెసు సభ్యుడు బెదరించారు

ఇరిగేషన్ పద్దుపై కోత వేయడంపై నేడు సభలో తిరిగి చర్చ ప్రారంభమైనప్పుడు శ్రీ ఎం. ఎస్. నంజప్పా ఈ బెదరింపు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మైసూరు ప్రభుత్వం రిట్ వేయవలసిన పరిస్థితులు ఏర్పడ గలవని అయన అన్నారు.

నదీ జలాల వివాదాన్ని పరిష్కరించకుండా కేంద్ర ప్రభుత్వం మైసూరుకు అన్యాయం చేస్తున్నదని అయన విమర్శించారు. గోదావరి మీద ఒక నీటిని మైసూరుకు ఇవ్వడం లేదని అయన అన్నారు

గుల్జారీ కమిషన్ విచారణకు అవకాశం జరగలేదని అయన అన్నారు. ఈ వివాదాన్ని మధ్యవర్తి పరిష్కారానికి విడేలించవలసి ఉంటుందని అయన అన్నారు.

ఇరిగేషన్ సౌకర్యాలు

స్వాతంత్ర్యం వచ్చి దగ్గినుంచి పుష్కలంగా ఇరిగేషన్ సౌకర్యాలు భూమి అయకట్టు పెరగలేదని జరుగుతున్న విమర్శను కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ రావు ఖండించారు.

లోకసభలో ఇరిగేషన్ పద్దుపై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ 1947లో ఇరిగేషన్ సౌకర్యాలు పుష్కలంగా ఉన్న భూమి దేశంలో అయిదు కోట్ల 60 లక్షల ఎకరాలు ఉంటే ఇప్పుడు అది ఎనిమిదికోట్ల 80 లక్షల ఎకరాలకు పెరిగిందని డాక్టరు రావు అన్నారు. ఆహారోత్పత్తి అయిదు కోట్ల 20 లక్షల టన్నుల నుంచి ఎనిమిది కోట్ల 60 లక్షల టన్నులకు పెరిగిందని అయన అన్నారు.

ఇది గణనీయమైన అభివృద్ధి అయినప్పటికి దేశంలోని ఇరిగేషన్ సౌకర్యాల మీద కంటే పడేళ్లు నుంచి ఆహారం దిగుమతి చేసుకోడానికి ఇండియా ఎక్కువ డబ్బు ఖర్చుపెడుతున్నదని అయన హెచ్చరించారు.

నలకోట 20 లక్షల ఎకరాలకు గాను కనీస ఇరిగేషన్ సౌకర్యాలు పుష్కలంగా మనం కల్పించగలిగితే ఆహారం విషయంలో స్వయంసమృద్ధిని సాధించగలమని అయన అన్నారు. జనాభా పెరుగుదలను కూడా దృష్టిలో పెట్టుకుంటే మరొక 20 లక్షల ఎకరాలకు నీటి సౌకర్యాలు కల్పించవలసి ఉంటుందని అయన అన్నారు.

ప్రభుత్వం చిన్నచిన్న పథకాల ఉపయోగాన్ని విస్మరించి, మధ్య తరగతి, భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఎక్కువ దృష్టిని కేంద్రీకరించుకున్నదు చేయబడిన విమర్శనుకూడా అయన త్రోసివేస్తూన్నారు.

దేశంలో 60 లక్షల బావులు ఉన్నాయని, వ్యవసాయానికి వీలైన భూమిలో మూడవ వంతు వీటిక్రింద సాగుచేయబడుతున్నదని అయన అన్నారు. వీటిలో చాలాభాగం బావులకు కరెంటు సౌకర్యాలు కలుగచేయబడి ద్వారా, చెదువులదా రా జరిగే ఇరిగేషన్ లిఫ్ట్ ఇరిగేషన్ డూయిట్లుగా మార్చబడినాయని అయన అన్నారు.

మొత్తంమీద దీర్ఘకాలంలో గొట్టపు బావులద్వారా జరిగే ఇరిగేషన్, కాలువల కంటే వ్యయం తో కూడినదని అయన అన్నారు. వాతావరణ పరిస్థితులను బట్టి మధ్యతరగతి, భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులు అవసరమని డాక్టర్ రావు అన్నారు.

ప్రస్తుతం ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల కారణంగా గండక్ ప్రాజెక్టు రాజస్థాన్ కెనాల్ కు కేటాయించిన కేంద్రం చేపట్టాలనే విషయాన్ని గురించి డాక్టరు రావు ఎటువంటి హామీ ఇవ్వలేదని అయన అన్నారు.

రాజస్థాన్ కాలవ నిర్మాణం చాలా భాగం పూర్తి అయింది. ఇంకా ఒక 70 మైళ్ళు మాత్రమే నిర్మించవలసి ఉంది. సంవత్సరానికి అరు. ఏడు కోట్లు ఖర్చు పెడితే నాలవ ప్రణాళికాంతానికి ఈ కాలవ నిర్మాణం పూర్తికావచ్చునని భావించబడుతున్నది. అయితే ఇప్పుడు ఉపయోగించే నిధులా కేంద్రం ఇచ్చే నిధులతోపాటు రాష్ట్రం కేటాయించులను ఏ విధంగా సమకూరుకోవడమా అని. కేంద్రం ఏడుకోట్లు ఇస్తే రాష్ట్రం మూడుకోట్లమేరకు మాత్రమే ఇస్తే నిధులను అందుకు కేటాయించగలదు.

శ్రీ బలరాజ్ మధోక్ ఈ సందర్భంలో లేవనెత్తుతూ ఎడారులలో ఇరిగేషన్ సౌకర్యాలను సంబంధించి విడేశ నిపుణులు ముఖ్యంగా ఈ రంగంలో అనుభవంగల ఇజ్రాయెల్ నిపుణుల అవసరం లేదా అని ప్రశ్నించారు.

బీహార్ అసెంబ్లీలో స్వేచ్ఛగా చెప్పులు. చెంపదెబ్బల ప్రయోగం

పాట్నా, జులై 10—బీహార్ విధాన సభలో చర్చల స్థానాన్ని నేడు బూట్లు, చెప్పులు, చెంపదెబ్బలు విసరడం ఒందారోపణలు ఆక్రమించి సభాకార్యక్రమాన్ని అకస్మాత్తుగా నిలుపుదల చేశాయి.

విధానసభలో ఆహార సమస్యపై నేడు ప్రత్యేకచర్చ జరుగుతున్నది సభలో గందరగోళం పెచ్చుపెరగడంతో దానిని ఒక 20 నిమిషాలపాటు ఆదిలో వాయిదా వేశారు.

తరువాత సాయంత్రం 3.30 గంటలకు అధ్యక్షత తిరిగి సమావేశమైనప్పుడు సభలో అస్తవ్యస్త పరిస్థితి ఏర్పడడం చూసి స్పీకర్ సభను రేపటికి వాయిదా వేశారు.

వ్యక్తిగతమైన వ్యాఖ్యలు రికార్డు నుంచి తొలగించడం జరిగింది.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ మునీశ్వర్ సింగ్‌కు ఒకమంత్రికి మధ్య జరిగిన తీవ్ర వాగ్వివాదం వ్యక్తిగతమైన నేరారోపణలకు దిగారాక ఫలితంగా సభ్యులు రెచ్చిపోయారు.

ఆహార చర్చలోపాల్గొంటూ అహారం దొంగ నిల్వదారులు వద్దనుండి మంత్రి అరు లక్షలు తీసుకున్న ఫలితంగా వారి మీద దాడులు నిలిచిపోయినట్టు అర్థం వచ్చేట్టుగా కాంగ్రెసు సభ్యుడు అరోపించాడు.

సభ్యుడు తన అరోపణలను ఋజువు చేయాలని మంత్రి సవాల్ చేశారు. దీనిపై న్యాయవిచారణ జరగాలని ఒక పక్షే ఈ అరోపణ ఋజువు అయిన పక్షంలో తాను ప్రభుత్వం నుంచి పార్టీ నుంచి కూడా రాజీనామా ఇస్తానని అయన అన్నారు.

వక్తలను పురస్కరించుకొని ఒక సభ్యునిపై మంత్రి అటువంటి అరోపణలు చేసినందుకు ఆసభ్యుడు ఆశ్చర్యం వ్యక్తంచేశారు.

దానికి మంత్రి తగిన జవాబుచెప్పగా సభ్యుడు మళ్ళీ ప్రతిసమాధానంచెప్పాడు.

ఈ లోపల సభలో గందరగోళ పరిస్థితి ఏర్పడి ఒకరిపై ఒకరు బూట్లు, చెప్పులు విసురుకోవడంతోపాటు ఒకరి నొకరు చెంపదెబ్బలు కూడాకొట్టుకున్నారు. తరువాత 20 నిముషాల పాటు సభ వాయిదా పేశారు.

సాయంత్రం 3.30 గంటలకు తిరిగి సమావేశంజరిగినప్పుడు స్పీకర్ సభను రేపటికి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

వేతనాలు, ధరలు లాభాల స్తంభన సమస్య

కేంద్ర మంత్రివర్గం చర్చించాలని ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ ప్రతిపాదన

న్యూఢిల్లీ జులై 10—

ఉప ప్రధాన మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ త్వరలో క్యాబినెట్ స్థాయిలో వేతనాలు, ఇంక్రిమెంట్లు, కరువుభత్యం లాభాలు, ఆదాయాలతోపాటు నిత్యావసర వస్తువుల ధరల స్తంభనపై చర్చ జరగాలని ప్రతిపాదించినట్టు తెలుస్తున్నది.

దేశంలో ప్రస్తుతం ఏర్పడిన ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలని కొంత కాలంనుంచి శ్రీ మురార్జీ దేశాయ్ అనుకొంటున్నట్టు తెలుస్తున్నది అయితే ఇటీవల ఢిల్లీలో జరిగిన ముఖ్య మంత్రుల సమావేశం సందర్భంలో ఎక్కువమంది ముఖ్య మంత్రులు తన ప్రతిపాదనను సమర్థనను తెల్పిన కారణంగా ఈ విషయంలో ముందడుగు వేయడానికి అయన ఉద్యుక్తులవుతున్నట్టు తెలుస్తున్నది.

ఇంతవరకు స్తంభనను సంబంధించి ఆర్థికశాఖ ఇదమిత్థమైన వరకూన్నేరీ రూపొందించలేదు మంత్రివర్గం స్తంభనప్రణాళికను ఆమోదించితే త్వరలో ఆర్థికశాఖ దీనికి సంబంధించి ఒక ముసాయిదా ఎత్తకాన్ని సిద్ధంచేస్తుందని తెలుస్తున్నది.

ఈ పథకం అమలుజరపడానికి ముందు రాజకీయ పార్టీలను కూడా సంప్రతించడం జరుగుతుందని తెలుస్తున్నది.

నిత్యావసర వస్తువులలో ధరల స్తంభన క్రింద వచ్చే వస్తువులలో వస్త్రాలు, అగ్గిపెట్టెలు ఎరువులు, బైసికిళ్ళు, ఎనర్, వనస్పతి ఉంటాయని తెలుస్తున్నది.

ఆహార ధాన్యాలను సంబంధించి కూడా ఇటువంటి చర్యలే తీసుకోవాలని ఆలోచన జరుగుతున్నది, అయితే ఈ విషయంలో కేంద్రం పూర్తిగా రాష్ట్రాల సహకారం మీద ఆధారపడవలసి ఉన్నది.

రూపాయి విలువ తగ్గించిన వెంటనే మిగతా విషయాలతోపాటు ధరలు వేతనాలు, ఆదాయాల స్తంభనను సంబంధించి కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి శ్రీ దేశాయ్ 15 రూపాయలతో కూడిన ఒక కార్యక్రమాన్ని అందజేశారు.

పులిగడ్డ ఆక్విడెక్టువద్ద కాల్వనీరు ఏటిపాలు

అధికారుల చర్యపై శ్రీ ఎస్. ఆర్. వై. శివరామప్రసాద్ తీవ్ర విమర్శ

'వృధాగాపోయే నీటితో రైతులు పొలాలు సాగుచేయడం నేరమా?' అని మాజీ మంత్రి ప్రశ్న

బల్లలపల్లి జులై 10—

కృష్ణాజిల్లా పులిగడ్డ వద్ద ఆక్విడక్టు బ్రిడ్జ్ నుంచి నీటిని నదిలోకి దిగివిడిచిపెట్టడం పట్ల మాజీ మంత్రి, శాసనసభ్యులు శ్రీ ఎస్ ఆర్ వై శివరామప్రసాద్ ఆశ్చర్యం ప్రకటించడంతో పాటు తమ తీవ్ర అభిప్రాయాన్ని వ్యక్తపరచారు.

శ్రీ శివరామప్రసాద్ నేడొక పత్రికా ప్రకటనలో దిగువను రైతాంగం పడుతున్న అవస్థలను ఈ కింది విధంగా పేర్కొన్నారు:

"నేను ఈ వారంలో దిగువలాలాకా అవనిగడ్డ ప్రాంతాన్ని స్వయంగా చూచినపుడు అక్కడి రైతాంగంపట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి ఆశ్చర్యమనిపించింది. ప్రాంతపు భూములకు కృష్ణ కాల్వకు దిగువలో పున్నాయి మామూలు వర్షాలలో ఈ ప్రాంతపు భూములు పై భాగంలో వున్న మిగిలిన జిల్లాలకన్నా ప్రాంతపు భూములకంటె ముందుగా సాగయే పంటకి చాలా కారణాలు వున్నాయి. ఈ భూములు ఎలవు ప్రాంతాలలో వుండడమే కాకుండా దక్షిణపు కాలువ అడ్డుపున్నందున రైతులు శ్రమపడి పిల్లలు పాయింట్ కింద కొహిజీ కాలవలోనే నాటుమన్ను పెంచి కాలువకు నీరు రాగానే, గండ్లుగానీ, అడ్డీలుగాగ వేసుకుంటారనే, సమీపానికి వృధాగా పోయేనీటితో పై ప్రాంతాలవారికంటే ముందుగానే సాగు చేసి, పేద భూములైనప్పటికి ఎక్కువలాభం పొందగలిగారు.

కాని, అన్ని ప్రాంతాలలో వలెనే ఈ ప్రాంతపు సాగుకూడా ఈ సంవత్సరం చాలా ఆలస్యమై ఎంతబాగా దెబ్బతినే ప్రమాదం ఏర్పడినప్పటికి కృష్ణ అనకట్ట కట్టినది మొదలు జులై 15 వరకు సాగు పారంభం కాని దుస్థితి కృష్ణా డెల్టా చరిత్రలో కని విని ఎరుగనిది.

ఈ సంవత్సరం సరయిన వర్షాలు లేక, ప్రభుత్వం వారు మెయిన్ కాలువకుపూర్తిగా నీరు వదిలే వరకు, నాట్లుమళ్ళకు మాత్రమే విడుదల చేసిన నీటితో, ఏ ప్రాంతంలో కూడా సాగు చేసుకోదగిన పుంతలు, పల్లమీద వారిపై కరిగి ఎర్రటి తీసుకుంటాయని అంతేకాదు. అవేక చోట్ల పోలీసులను కాపలా పెట్టారు. కేసులు పెట్టి జరిమానాలు విధించిన సందర్భాలు కూడా వినవచ్చాయి

అసలు పరిస్థితేమంటే, దిగువ జిల్లాకా మొత్తం గ్యారంటీడ్ అయకట్టుగా ఏర్పాటైనది. పై పిచ్చు పై భాగంలో వున్న రైతులకు నాట్లుమళ్ళకు రావలసిన నీటికి ఎట్టి ఆటంకం కలిగించకుండా గ్రాంచి కాలువల చివరల వున్న సన్నకారు రైతులు వృధా పోయే నీటితో సాగుచేయడాన్ని అనుమతించి, పులిగడ్డవద్ద ఆక్విడక్టు బ్రిడ్జ్ నుంచి నీటిని నదిలోకి విడిచిపెట్టడం ఆశ్చర్యకరమైన విషయాలు.

బహుశః ఈ నీటిని పులిగడ్డవద్ద నదిలోకి విడిచిపెట్టకుండా కాలువలనే చివరకు పోటెత్తిన్నట్టయితే కాలువ పొంగి గట్టు దెబ్బతినవచ్చునని అధికారులు అభిప్రాయం అయివుండవచ్చు ఒకవేళ అది నిజమేనేనని అంటే, ఆ నీటితోనే క్రింది రైతులను బాయిలు ద్వారా ఎల్లపు ప్రాంతపు భూములను సాగుచేసుకోవడానికి అనుమతించి వుండి వలిసినది అన్నదు వీరు వృధాగా పోదు కాల్వట్ల దెబ్బతినవు. మిగతా ప్రాంతాలలో పరిస్థితులు ఎలావున్నా వృధాగాపోయే నీటితో మాత్రం ఈ ప్రాంతపు రైతులు ఈ ప్రాంతపు భూములు పై భాగంలో వున్న మిగిలిన జిల్లాకా ప్రాంతపు భూములకంటె ముందుగా సాగయే పనికి దానికి చాలా కారణాలు వున్నాయి. ఈ భూములు ఎలవు ప్రాంతాలలో వుండడమే కాకుండా దక్షిణపు కాలువ అడ్డుపున్నందున రైతులు శ్రమపడి పిల్లలు పాయింట్ కింద కొహిజీ కాలవలోనే నాటుమన్ను పెంచి కాలువకు నీరు రాగానే, గండ్లుగానీ, అడ్డీలుగాగ వేసుకుంటారనే, సమీపానికి వృధాగా పోయేనీటితో పై ప్రాంతాలవారికంటే ముందుగానే సాగు చేసి, పేద భూములైనప్పటికి ఎక్కువలాభం పొందగలిగారు.

కాని, అన్ని ప్రాంతాలలో వలెనే ఈ ప్రాంతపు సాగుకూడా ఈ సంవత్సరం చాలా ఆలస్యమై ఎంతబాగా దెబ్బతినే ప్రమాదం ఏర్పడినప్పటికి కృష్ణ అనకట్ట కట్టినది మొదలు జులై 15 వరకు సాగు పారంభం కాని దుస్థితి కృష్ణా డెల్టా చరిత్రలో కని విని ఎరుగనిది.

ఈ సంవత్సరం సరయిన వర్షాలు లేక, ప్రభుత్వం వారు మెయిన్ కాలువకుపూర్తిగా నీరు వదిలే వరకు, నాట్లుమళ్ళకు మాత్రమే విడుదల చేసిన నీటితో, ఏ ప్రాంతంలో కూడా సాగు చేసుకోదగిన పుంతలు, పల్లమీద వారిపై కరిగి ఎర్రటి తీసుకుంటాయని అంతేకాదు. అవేక చోట్ల పోలీసులను కాపలా పెట్టారు. కేసులు పెట్టి జరిమానాలు విధించిన సందర్భాలు కూడా వినవచ్చాయి

అసలు పరిస్థితేమంటే, దిగువ జిల్లాకా మొత్తం గ్యారంటీడ్ అయకట్టుగా ఏర్పాటైనది. పై పిచ్చు పై భాగంలో వున్న రైతులకు నాట్లుమళ్ళకు రావలసిన నీటికి ఎట్టి ఆటంకం కలిగించకుండా గ్రాంచి కాలువల చివరల వున్న సన్నకారు రైతులు వృధా పోయే నీటితో సాగుచేయడాన్ని అనుమతించి, పులిగడ్డవద్ద ఆక్విడక్టు బ్రిడ్జ్ నుంచి నీటిని నదిలోకి విడిచిపెట్టడం ఆశ్చర్యకరమైన విషయాలు.

కాలువకు గండ్లు పెడ్డకుండా పక్రమంగా భూములద్వారా సాగుచేసిన రైతులపైవేసిన జరిమానాలను, పెనాల్టీలను రద్దుచేయవలసినవి, కేసులను ఉపసంహరించుకోవలసిన కోరుతున్నాను లేకుంటే ఈ ప్రాంతపు రైతాంగపు తీవ్రమైన విరసనలను ప్రభుత్వం గురికావలసి వుంటుందని హెచ్చరిస్తున్నాను."

కేరళ ఐక్యసంఘటనలో ముసలం: శ్రీసుందరయ్య ప్రకటన తెచ్చిన చిచ్చు

త్రివేంద్రం జులై 10—కేరళరాష్ట్ర ఆహార సమస్యను పరిష్కరించడంలో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీతో మిశ్రమ మంత్రివర్గంలోని మిగిలిన ఆరు పార్టీలు సహకరించడం లేదని అతివాద కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య చేసిన ప్రకటనను మితవాద కమ్యూనిస్టుపార్టీ, ముస్లింలీగ్ ఆర్. ఎస్. పి. లు నేడు పదాలే చేశాయి.

అసలుమార్క్సిస్టు పార్టీయే పూర్తి ప్రొక్యూర్‌మెంటు వ్యతిరేకంగా వుందని వాడు అన్నాడు. కేరళ ఆహార శాఖ మార్క్సిస్టుల చేతిలో వుంది.)

కేరళరాష్ట్రి ముస్లింలీగ్ అధ్యక్షుడు శ్రీ సయ్యద్ అబ్దుల్ రహమాన్ బఫాకి ధంతల్ శ్రీ సుందరయ్య ప్రకటనను శుద్ధ అబద్ధంగాను, వాస్తవానికి ఎంతో దూరమైనదని" అని నిర్మొహమాటంగా అభివర్ణించారు.

వాస్తవం చెప్పాలంటే అధికార పార్టీలన్నిటిలోకి తాము ప్రభుత్వంతో ఎక్కువ సహకరించుచున్నట్టు అయన రళ్ళి రోటలో ఒక ప్రకటనచేస్తూ చెప్పారు.

మిగలు ధాన్యాన్నంతా ప్రొక్యూర్ చేయాలని సమన్వయ సంఘం నిర్ణయించినట్ల అయన చెప్పారు. పిద్ద దూస్యాములవద్ద పది క్వింటాల్స్ దియ్యంగాని లేక 20 క్వింటాల్స్ ధాన్యంగాని ఉంచి మిగిలినదంతా ప్రొక్యూర్ చేయాలని నిర్ణయించినట్లు అయన చెప్పారు. ఈ నిర్ణయాన్ని అమల చేయడంలో సహాయం చేయవలసింది సివిల్ సప్లయిస్ కమిటీ అని అయన అన్నారు. ఇక తాము ప్రొక్యూర్‌మెంటును వ్యతిరేకించుతున్నదనే దానికి అస్కార మెక్కడిదని శ్రీ తంగల్ ప్రశ్నించారు.

అసెంబ్లీ సంయుక్త సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ. వి. మాధవన్‌నాయర్ కూడా శ్రీ సుందరయ్య ప్రకటనను "అసత్య పూరితమైనదిగా" అభివర్ణించాడు. కేరళ ప్రభుత్వం అనుసరించుతున్న విధానం కంటే మార్క్సిస్టు పార్టీ ఏ మాత్రం అభివృద్ధికరమైన విధానాన్ని సూచించలేదని అయనఅన్నారు.

రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ ఉపనాయకుడు శ్రీ బెబీజాన్ కూడ శ్రీ సుందరయ్య ప్రకటనను విమర్శించారు.

భూమిశిస్తు స్థానే వ్యవసాయ ఆదాయం పన్ను

విధించాలని రెవిన్యూ పద్దుపై చర్చ సందర్భంలో ప్రతిపక్ష సభ్యుల సూచన

హైదరాబాద్, జులై 10—

భూమి శిస్తును రద్దుచేసి, వ్యవసాయ ఆదాయంపన్నును విధించాలని, రెవిన్యూ బోర్డును, రెవిన్యూ డివిజనల్ ఆఫీసును మద్యనిషేధాన్ని రద్దుచేయాలని, రెవిన్యూ ఎకైజ్ జిల్లా పరిపాలన పద్దు గ్రాంటులపై నేడు జరిగిన చర్చ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు సూచించారు.

శ్రీ కె. గోవిందరావు (కమ్యూ) మాట్లాడుతూ రెవిన్యూబోర్డును కొనసాగించడానికి సహేతుక కారణం కన్పించడం లేదని అన్నారు. మద్యనిషేధాన్ని రద్దుచేయాలని సభ్యుడు కోరుతూ అది ఎలమైన తరువాత కూడ దానిని కొనసాగించడం దేనికి అని ప్రశ్నించారు.

పది రూపాయల శిస్తు రద్దు ప్రతిపాదనను, మెట్ట భూములకే కాక మాగాణిభూములకు కూడా వర్తింప చేయాలని శ్రీయుతులు జి. సత్యనారాయణరావు, శ్రీ టి నాగేశ్వరరావు కోరారు.

శ్రీ ఎం. వి. రాజారావు మాట్లాడుతూ ఆహార ధాన్యాల వంటలపై పన్నులను మినహాయించాలని సూచించారు.

నాగార్జునసాగర్‌కు కేంద్రం నిధుల కేటాయింపు

శాసన మండలి సభ్యుల విమర్శ

హైదరాబాద్, జులై 10—నాగార్జునసాగర్ వద్దర నిర్మాణానికి తగిన నిధులను కేంద్రం సకాలంలో మంజూరు చేయకపోయినపక్షంలో రాష్ట్రం మిగులు ధాన్యాన్ని కేంద్రానికి యివ్వబోమని స్పష్టపరచాలని పలువురు సభ్యులు నేడు శాసన మండలిలో సూచించారు.

ప్రశ్నోత్తరాల సందర్భంలో శ్రీ పింగళి రాజా రామకృష్ణయ్య అడిగినప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి జవాబుచెబుతూ కడచిన సంవత్సరం నాగార్జునసాగర్‌కు 20 కోట్ల రూపాయల మేరకు సహాయం కావాలని కోరగా, కేంద్రం పదహారున్నర కోట్లు యిచ్చినదని ఈ మొత్తం కూడా యివ్వాలన్పి మంజూరుచేసినదని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ సంవత్సరం 17.5 కోట్లు అవసరం అవుతుందని కేంద్రానికి తెలియజేయగా ఎనిమిదికోట్లు ఇవ్వడం జరిగినదని ముఖ్యమంత్రి తెలిపారు.

నాగార్జునసాగర్‌కు అదనంగా నిధులను కేటాయించాలని కేంద్రంపైతీవ్రమైన వత్తిడి ప్రభుత్వం తీసుకొస్తున్నదని ముఖ్యమంత్రి ఈ సందర్భంలో తెలిపారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్దర నిర్మాణానికి కేంద్రం తగిన మొత్తంలో నిధులను కేటాయించక పోయిన పక్షంలో మిగులు ధాన్యం కేంద్రానికి సప్లయి చేయబోమని హెచ్చరించాలని పలువురు కాంగ్రెసు ప్రతిపక్ష సభ్యులు కూడా సూచించారు.

మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి నేడు శాసనమండలిలో ప్రమాణ స్వీకారం చేశారు.

మంత్రి వర్గంలో శాసన సభ్యులు అయిదుగురిని నియమించ నందుకు చైర్మన్ శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ముఖ్యమంత్రిని అభినందించారు.

ఇటీవల ఖమ్మం సమీపంలో మంత్రి శ్రీ సిద్ధారెడ్డి ప్రయాణం చేస్తున్న కారుపై జరిగిన బాంబుదాడికి చేసిన ప్రయత్నం నుంచి సురక్షితంగా బయట పడినందుకు కూడా శ్రీ బ్రహ్మయ్య శ్రీ సిద్ధారెడ్డికి అభినందనలు తెలిపారు.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో గందరగోళం

కాంగ్రెసువాదులు సొమ్ము యివ్వజూపినట్టు బంగ్లా కాంగ్రెసు సభ్యుని ఆరోపణ

కలకత్తా, జులై 10—కాంగ్రెసులో చేరవలసినదని, డబ్బు యివ్వగలమని ఇద్దరు కాంగ్రెసు సభ్యులు తనను వేధించుకుతింటున్నారని బంగ్లా కాంగ్రెసు సభ్యుడు శ్రీ జగపతి హన్సదా నేడు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో వెల్లడించారు.

తన జీవితం దుర్భరం చేస్తున్నారని కూడా అయన స్పీకరుకు ఫిర్యాదు చేశాడు.

కాంగ్రెసు సభ్యులు ఇందుకు తీవ్ర అక్షేపణ తెలుపుతూ కేకలు వేయడంతో గందరగోళం ఏర్పడింది.

ఇద్దరు కాంగ్రెసు సభ్యుల పేర్లను కూడా అయన వెల్లడించాడు. సభలోవున్న ఒక సభ్యుడు దానిని ఖండించాడు.

కలకత్తా ట్రాంవేస్ యాజమాన్యం

ప్రభుత్వం స్వీకరించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం

కలకత్తా, జులై 10—కలకత్తా ట్రామ్‌వేస్ కంపెనీ యాజమాన్యాన్ని మూడువంతుల్రాంపాటు తీసుకోడానికి పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం నేడు నిర్ణయించింది. నగర రవాణా వ్యవస్థలో ఏర్పడిన సంక్షోభాన్ని నివారించడానికి ఈ చర్య తీసుకున్నట్టు తెలుస్తున్నది.

ఈ వారం లోపుగా శాసనసభ ముందు ఉంచవలసిన బిల్లు ముసాయిదాను ప్రభుత్వం తయారు చేస్తున్నట్టు మంత్రివర్గం నుంచి అందుతున్న సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

యాజమాన్యం గడువును పొడిగించడానికి, తగ్గించడానికి కూడా ఈ బిల్లులో అనుబంధాలు చేర్చుతున్నారు.

మంత్రివర్గం నిర్ణయాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి వివరించనున్నారు.

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు గత రాత్రి ఢిల్లీ నుంచి తిరిగి వచ్చారు. ఈ బిల్లుకు కేంద్రానికి అభ్యంతరం ఉండబోదని అయన భావిస్తున్నట్టు తెలుస్తున్నది. కాంగ్రెసు ప్రతిపక్షం అభిప్రాయాలు కూడా ఇందుకు అనుకూలంగా ఉన్నట్టు తెలుస్తున్నది.

ప్రధానితో గాడ్గిల్ భేటీ

న్యూఢిల్లీ, జులై 10—రాజ్యసభ సభ్యుడు డాక్టర్ డి. ఆర్. గాడ్గిల్ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని నేడు కలుసుకున్నారు.

ప్రణాళికా సంఘం డిప్యూటీ చైర్మన్ పదవికి డాక్టర్ గాడ్గిల్‌ను నియమించుతారని భావించబడుతున్నది.

సూయెజ్ ప్రాంతంలో సమితి పరిశీలకుల బృందం

భద్రతా సంఘం ఆమోదం

న్యూయార్క్, జులై 10—సూయెజ్ కాల్వ ప్రాంతంలో తరచు సంఘర్షణ జరిగే మండలంలో సమితి పరిశీలకుల బృందాన్ని ఎందాలనే ప్రతిపాదనను భద్రతా సంఘం ఆమోదించినది.

ఈ మేరకు తర్కాలు గైకొనవలసినదిగా ఉ థాంట్‌ను కోరడం జరిగినది ఈ నిర్ణయం జరగడానికి ఇండియా ప్రతినిధి కృష్ణ మేనన్ దోహదం చేసినది.

సమితి పరిశీలకులను ఆ ప్రాంతానికి పంపడానికి తగిన ఏర్పాట్లను గురించి సమితి అధికారులు చర్యలు గైకొంటున్నారు.

ఈజిప్టు ఇందుకు సమ్మతించగా ఇజ్రాయిలీ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది.

పోర్టు సయ్యద్‌లో రష్యా యుద్ధనౌకలు

దుర్రాక్రమణ ప్రతిఘటనకు అణ్వస్త్రాలు సిద్ధంగా వున్నాయట

కయిరో, జులై 10—సోవియట్ యుద్ధనౌకలు నేడు పోర్టు సయద్, అలిగ్జాండ్రియా రేవులకు చేరినవి.

ఈ నౌకలు అణ్వస్త్ర మిసైలీలను సయితం ప్రయోగించ గలవు.

దుర్రాక్రమణ ప్రతిఘటనలో సోవియట్ నౌకలు ఈజిప్టు దళాలతో సహకరించడానికి సర్వసన్నద్ధంగా వున్నాయని సోవియట్ అడ్మిరలు మలకోవ్ ప్రకటించాడు.

మొత్తం ఎనిమిది రష్యా యుద్ధ నౌకలు నేడు పోర్టు సయద్‌కు చేరినట్టు వాటిలో ఒక నౌక అణ్వస్త్ర మిసైలీలను ప్రయోగించే పాదన సంపత్తి గలదిగా అయన వెల్లడించాడు.

అరబ్ శిఖరాగ్ర సమావేశం

కయిరో, జులై 10—ప్రెసిడెంట్ నాసర్, అల్జీరియా ప్రధాని బౌమిడియన్, జోర్డాన్ రాజు హుస్సేన్ త్రైపాక్షిక అరబ్ శిఖరాగ్ర సమావేశం నేడు జరిగినది.

అరబ్ భూభాగంనుంచి ఇజ్రాయెల్ సేనలు ఉపసంహరించడానికి నిరాకరించిన పక్షంలో గైకొనవలసిన చర్యల పనస్వయం గురించి అరబ్ రాజ్యాధి నేతలు నేడు చర్చించారు.

ప్రెసిడెంట్ జాన్సన్, ప్రెసిడెంట్ డిగోల్, ప్రధాని విల్సన్‌లతో తాను జరిపిన సంప్రతింపులను గురించి రాజు హుస్సేన్ వివరించాడు.

సిక్కిం, భూటాన్ సరిహద్దులో చైనా సేనల సంచలనం

కేంద్ర మంత్రివర్గం ఉప సంఘం పరిశీలన

న్యూఢిల్లీ, జులై 10—సిక్కిం, భూటాన్ సమీపంలో చైనా సైనిక దళాల సమీకరణపై కేంద్ర మంత్రివర్గం ఉప సంఘం చర్చించినట్టు తెలుస్తున్నది.

చైనా సైనికుల సంచలనానికి సర్వర్‌బారి పరిస్థితికి ఎట్టి సంబంధంలేదని అధికార వర్గాలవారు భావిస్తున్నారు.

సర్వర్‌బారి పరిస్థితి త్వరలో అదుపులోకి రాగలదని అధికారవర్గాలవారు ఆశిస్తున్నారు.

జపాన్ తుపానులో 360 మంది మృతి

టోక్యో, జులై 10—దిన, పెను తుపానులో జపాన్‌లో మొత్తం 360 మంది మరణించారు. దాదాపు అయిదు వందల మంది గాయపడ్డారు.

కూలిపోయిన ఇళ్ళలో వున్న శవాలను వెలికి తీయడానికి సైనిక దళాలు, అహోరాత్రులు పని చేస్తున్నాయి.

సిటీ బస్సులు

ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్ జులై 10—విజయవాడ సిటీబస్సుల రూట్లపై తాత్కాలిక బస్సు పర్మిట్లద్వారానే శాశ్వత బస్సు పర్మిట్లు మంజూరు చేయడం గురించి ఆర్. టి. ఎ. నుంచి వచ్చిన సిఫారసును ప్రభుత్వం ఆమోదించినట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాస

"కాంగో వ్యవహారాలలో జోక్యం కట్టిపెట్టండి"

అన్ని రాజ్యాలకు భద్రతాసంఘం విజ్ఞప్తి

న్యూయార్క్, జులై 11—

కాంగో ప్రజాస్వామిక రిపబ్లిక్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కిరాయి సైనికుల రిక్రూట్‌మెంట్‌లో తోడ్పడుతున్న దేశాలను భద్రతాసంఘం గత రాత్రి ఏకగ్రీవంగా ఖండించింది. కాంగోలోని తిరుగుబాటువర్గాలవారు తమ భూభాగాలను కాని, తమ జాతీయులను కాని వినియోగించుకొనకుండా కట్టుదిట్టాలు చేయాలని సమితి సభ్యత్వదేశాలను భద్రతాసంఘం కోరింది.

భద్రతా సంఘం ఈ సందర్భంగా ఇండియా, ఇథియోపియా, మాలీ, నైజీరియా దేశాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదించింది.

తొలత భద్రతాసంఘ అత్యవసర సమావేశంలో భారతప్రతినిధి శ్రీ జి పార్థసారథి ప్రసంగిస్తూ, మధ్య, దక్షిణ ఆఫ్రికాలలో పలవ శక్తులు కాంగో సమైక్యతను భంగం కల్గించ ప్రయత్నిస్తున్నాయని అన్నారు.

ఏ రాజ్యం కూడా కాంగో తిరుగుబాటు వర్గాలకి కిరాయి సైనికులను భర్తీచేసుకొనడానికి తమభూభాగంలో అవకాశంఇవ్వరాదని కోరారు. తమ జాతీయులు కాంగోలో పోరాడడాని వెళ్ళకుండ ఏ రాజ్యం ప్రోత్సహించరాదని కోరారు.

కాంగోకు సైనిక సహాయం

అడిస్‌అబాబా, జులై 11— కిసాంగాని రాష్ట్ర తూర్పు భాగంలో కిరాయి సైనికులను అణచివేయడానికి కాంగోకు ఇథియోపియా ప్రభుత్వం సైనిక సహాయాన్ని ఇవ్వగలదని నేడు అధికారికంగా ప్రకటించింది.

కిసాన్ గనిలో కాల్పుల విరమణ

కిసాంగాని, జులై 11 — కిసాంగాని రాష్ట్రంలోని కిసాన్ గనిలో కిరాయి సైనికుల అధీనంలోగల పౌరులు వెళ్ళిపోవడానికి ఏర్పాటుగా ఆ ప్రాంతంలో కాల్పుల విరమణకు కాంగో అధ్యక్షులు జోసెఫ్ మొబుటు ఉత్తర్వు చేశారు

కిసాన్ గని విమానాశ్రయాన్ని విదేశీ కిరాయి సైనికులు తమ అధీనంలోనే ఉంచుకున్నారని తెలుస్తున్నది.

ఈ తిరుగుబాటు దార్లకు లొంగిపోవాలని వారు నిర్బంధించినట్టు ప్రజలను వదలి వేయాలని కాంగో అధ్యక్షులు మొబుటు ఒక విజ్ఞప్తి చేశారు.

తిరుగుబాటుదార్లు యూనివర్శిటీ ప్రొఫెసర్లను, స్త్రీలను, పిల్లలను నిర్బంధించారు. వీరిలో దాదాపు 18 మంది యూరోపియన్ విలేకరులు ఉన్నారు.

హాంకాంగ్‌లో శాంతి భద్రతలు

తగుచర్యలు తీసుకుంటామని చైనాకు బ్రిటన్ స్పష్టీకరణ

లండన్, జులై 11— హాంకాంగ్‌లో శాంతి భద్రతలు నెలకొనడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటామని బ్రిటన్ చైనాకు తెలిపింది.

బ్రిటిష్ ప్రభుత్వకామన్ వెల్త్ కార్యదర్శి హెడ్డిబర్టుడౌడెన్ ఈ సంగతిని తెలిపారు.

పీకింగ్‌లోని బ్రిటిష్ దౌత్య ప్రతినిధి డోనల్డ్‌హాన్‌సన్ చైనా విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చైనీయుల కన్వెంషన్ చర్యలపై తీవ్రమైన ఆక్షేపణను అందచేశారు.

హాంకాంగ్‌లో శాంతి భద్రతల రక్షణకు అక్కడ అధికారులు తీసుకొనే అన్ని చర్యలను బ్రిటిష్ ప్రభుత్వం బలపరచగలదని డౌడెన్ తెలిపారు.

హాంకాంగ్ ప్రాంతంలో గత వారాంతంలో జరిగిన సంఘటనలను పార్లమెంటులో ప్రస్తావిస్తూ బడుగు హాంకాంగ్ పోలీసులు చనిపోయారని, పదకొండు మంది గాయపడినారని తెలిపారు.

హాంకాంగ్ ప్రాంతంలోకి వెళ్ళరాదని చైనీయులకు హెచ్చరిక

హాంకాంగ్, జులై 11 — హాంకాంగ్ ప్రాంతంలోనికి వెళ్ళి ఇబ్బందులను కల్పించరాదని చైనా అధికారులు క్వాంగ్‌టుంగ్ రాష్ట్రంలోని ప్రజలను, రైతులను హెచ్చరించారు.

గత శనివారం హాంకాంగ్ ప్రాంతంలో జరిగిన సంఘటనలో బడుగుదు హాంకాంగ్ పోలీసులు చనిపోయారు.

పరిహద్దును దాటి హాంకాంగ్ ప్రాంతంలోకి వెళ్ళేవారు కనిపించడం కారణం చైనా ప్రభుత్వం హెచ్చరించింది.

బస్సుపై మూడువందల అతివాదుల దాడి

హాంకాంగ్‌లోని యాత్రికుల విభాగమైన కోలూన్‌లో దాదాపు మూడువందల మంది భద్రతా సంఘం ఈ సందర్భంగా ఇండియా, ఇథియోపియా, మాలీ, నైజీరియా దేశాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదించింది.

తొలత భద్రతాసంఘ అత్యవసర సమావేశంలో భారతప్రతినిధి శ్రీ జి పార్థసారథి ప్రసంగిస్తూ, మధ్య, దక్షిణ ఆఫ్రికాలలో పలవ శక్తులు కాంగో సమైక్యతకు భంగం కల్గించ ప్రయత్నిస్తున్నాయని అన్నారు.

ఏ రాజ్యం కూడా కాంగో తిరుగుబాటు వర్గాలకి కిరాయి సైనికులను భర్తీచేసుకొనడానికి తమభూభాగంలో అవకాశంఇవ్వరాదని కోరారు. తమ జాతీయులు కాంగోలో పోరాడడాని వెళ్ళకుండ ఏ రాజ్యం ప్రోత్సహించరాదని కోరారు.



ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మొన్న షక్కర్‌నగర్‌లోని పవర్ ఆల్కహాల్ ఫ్యాక్టరీని సందర్శించినప్పుడు అక్కడి ఉత్పత్తులను తిలకిస్తున్న దృశ్యం

ఖట్మండూలోని చైనా దౌత్య కార్యాలయ దుష్ప్రచారం

- నేపాల్ ప్రభుత్వం తీవ్రనిరసన

ఖట్మండూ, జులై 11 —

ఖట్మండులోని చైనా దౌత్యకార్యాలయం వారి బులిటిన్‌లో కొన్ని అసత్యారోపణలను పీకింగ్ ప్రభుత్వం చేసినందుకు నేపాల్ ప్రభుత్వం తన తీవ్రమైన ఆక్షేపణను తెలిపింది.

చైనా అనుసరిస్తున్న విధానాలు, దాని చర్యలు ఉభయ దేశాల సంబంధాలపై దుష్ప్రభావాన్ని ప్రసరింపజేయగలవని కూడా నేపాల్ ప్రభుత్వం హెచ్చరించింది.

ఖట్మండులోని చైనా దౌత్య కార్యాలయం విన్న విడుదలచేసిన అధికార బులిటిన్‌లో నేపాల్ రాజు మహేంద్ర జన్మదినోత్సవంనాడు ఏర్పాటుచేసిన ప్రదర్శనలో భారత అభివృద్ధి నిరోధకులు, అమెరికా సామ్రాజ్యవాదులు, రష్యా సంస్కరణవాదుల ప్రోత్సాహంతో నేపాల్ దుండగులు చైనా స్టాల్ ముందు జరిపిన అల్లరులను నేపాల్ ప్రభుత్వం కూడా ప్రోత్సహించిందని ఆరోపించింది.

ఈ ప్రదర్శకులను చెదరగొట్టమని చైనా దౌత్య సిబ్బంది నేపాల్ అధికారులను కోరినా వారు సహకరించలేదని, అంతా ప్రదర్శకులను ప్రోత్సహించి నాయకత్వం వహించారని ఈ బులిటిన్‌లో ఆరోపించబడింది.

నేపాల్‌లోని అభివృద్ధి నిరోధకులు, విద్యార్థులు మావో త్సాడ్డీలను ధరించడాన్ని, మావో సూక్తుల గ్రంథాన్ని చేతపట్టుకొని తిరుగడాన్ని, ఇతర చైనా సాహిత్యాన్ని, చిత్రాలను పంచడాన్ని కలిపివేయాలని నెత్తుటిపర్యంతాలను ప్రజలు పెట్టారని, ప్రదర్శకులు చైనా స్టాల్‌లోని మావో బొమ్మను దించివేసినప్పుడు అక్కడున్న విద్యార్థులు తమనెత్తుటితో మావోను రక్షిస్తామని భారత అభివృద్ధి నిరోధకులతో పోరాడతామని ప్రకటించారని ఈ బులిటిన్‌లో కలదు.

నేపాల్ అధికారులు సామ్రాజ్యవాదుల ప్రోత్సాహంతో వలె చేస్తున్నారని చైనా ఆరోపించింది.

"రైజింగ్ నేపాల్" పత్రిక ప్రకటన

చైనా విస్తృతమైన ఖట్మండు-కొడారి రోడ్డు నేపాల్ మిత్రదేశాలకు వ్యతిరేకంగా ఉపయోగించబడకుండా స్తామని భారత, నేపాల్ స్నేహసంబంధాలకు ఈ రోడ్డువల్ల ఎట్టి ప్రమాదం ఉండబోదని ఈ పత్రిక పేర్కొన్నది.

పీకింగ్ రేడియో దుష్ప్రచారం

నేపాల్ ప్రభుత్వం, ప్రజలపై పీకింగ్ రేడియో తీవ్రమైన దుష్ప్రచారాన్ని ప్రారంభించింది.

ఈ మధ్య ఖట్మండూలో జరిగిన ప్రదర్శనలకు భారత రాయబార కార్యాలయ రెండవ కార్యదర్శి శ్రీ సింగ్ నాయకత్వం వహించారని. ఆయనను తర్వాత చైనా అనుకూల వర్గాలు కొట్టాయని ఈ రేడియో ప్రకటించింది.

ఈ రేడియో ప్రకటనను చదివి వినిపించిన తరువాత నేపాల్ ప్రభుత్వం ఖట్మండు-కొడారి రోడ్డు మీద పోలీసు అధికారులు తనిఖీ పట్టుకొన్నారని జూన్ 12వ తేదీ రెండు దినపత్రిక (విశాలాంధ్ర)లో ఎదిన వార్తలో గల ఆరోపణలు నిజంకావని ముఖ్యమంత్రి నేడు శాసన సభలో చెప్పారు.

శ్రీ టి. హనుమంతరావు అడిగిన అవ్యవస్థి ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి పోలీసులు అందజేసిన సమాధానం ప్రకారం అలాటి సంఘటనే అసలు జరగలేదని తెలియజేశారు.

ఈ సంఘటనను గురించి ఆ వార్తా పత్రిక నుంచికూడా దర్యాప్తు చేయాలని, పోలీసులు ఆ వార్తను నిరాకరించినందున వాస్తవాన్ని తెలుసు కొనడానికి ప్రభుత్వం ప్రయత్నించాలని శ్రీ నాగిరెడ్డి సూచించారు.

"విశాలాంధ్రలో ఎన్నో వస్తుతూ వుంటాయి" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

ఆయన ఇలా చెప్పినప్పుడు, ఆ వార్త యథార్థం కానప్పుడు పోలీసులు వెంటనే దానిని ఖండించి వుండవలసిందని కొందరు ప్రతిపక్ష సభ్యులు అన్నారు.

కొందరు కాంగ్రెసువాదులు దానిలో వున్నారనే ఆరోపణ వున్నదనగా, ఈ విషయాన్ని గురించి దర్యాప్తు చేయడానికి రెడ్డి క్లేడర్స్‌లో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని డెమొక్రాటిక్ ఫ్రంట్ ఉపనాయకుడు శ్రీ బి, రత్న సభావతి సూచించగా ముఖ్యమంత్రికి, శ్రీ రత్న సభావతికి వాగ్యుద్ధం జరిగింది.

ముఖ్యమంత్రి "మీ తెవడు?" అని ప్రశ్నించగా, శ్రీ రత్న సభావతి "తమ తెవడు?" అని అన్నారు.

"మనం ఎవరమో ప్రపంచం అంతటికి తెలుసునని కూడా ఆయన అన్నారు.

అంతకుముందు శ్రీ టి. నాగిరెడ్డి అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ, ముఖ్యమంత్రి గత మే నెలలో అనంతపురంలో ఒక ఆస్పత్రిలోహోటల్ క్లీనర్‌కర్మ మృతిని గురించి పోలీసు విచారణ కోసం ప్రభుత్వం ఎదురుచూస్తున్నదని చెప్పారు.

తిరుపతి కాటన్ మిల్స్

గత మూడు మాసాలుగా కార్మికులకు జీతాలు చెల్లించని తిరుపతి కాటన్ మిల్స్‌ను స్వాధీనం చేసుకొనాలనే ప్రభుత్వం ప్రతిపాదన లేదని కార్మికమంత్రి కొండా లక్ష్మణ్ శ్రీ ఎ. ఈశ్వరరెడ్డికి తెలియజేశారు.

తనకు అందిన టెలిగ్రాం ప్రకారం, మిల్స్‌ను మూసివేసినట్టు, ప్రభుత్వం స్వాధీనంచేసుకొనాలని సూచించినట్టు ఆ పత్రికలు వ్యాఖ్యానించారు.

కార్మికులు కార్మికశాఖద్వారా తమజీతాల చెల్లింపు విషయంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయవచ్చునని మంత్రి చెప్పారు.

తెలుగు మాట్లాడేవారు అధికంగా వున్న ప్రాంతాలలో కన్నడ, తమిళభాషలతోపాటు తెలుగును కూడా ఉపయోగించాలని, మైసూరు పట్టణం ప్రభుత్వాలు అడిగాలిచ్చినట్టు ఆరోగ్య శాఖమంత్రి పి. ఎ. నరసింహారావు శ్రీ వావిలాలకు తెలియజేశారు.

మహారాష్ట్ర ప్రభుత్వం కూడా అలాంటి పోకడలు కలుగజేసిన విషయం తనకు తెలియదని ఆయన అన్నారు.

ఇతర రాష్ట్రాలలో తెలుగు మాట్లాడే వారికి రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం అల్ప సంఖ్యాక వర్గాల కమిషనర్‌కు విజ్ఞప్తి చేయాలని శ్రీ వావిలాల సూచించారు.

పాకిస్తాన్‌లో నిర్బంధంలో వున్న భారతీయులు

విడుదలసాధనకు చేసిన ప్రయత్నాల వైఫల్యం

న్యూఢిల్లీ, జులై 11— పాకిస్తాన్‌లో ఇప్పటికీ డిటెన్షన్‌లో వున్న భారత పౌరులందరిని పాకిస్తాన్ ప్రభుత్వం విడుదల చేసేటట్టు చూడడానికి ఇండియా చేసిన ప్రయత్నాలు ఇంతవరకు ఫలించ లేదని నేడు లోకసభలో విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ ఎం. సి. దాగ్లా తెలియజేశారు.

శ్రీ ఎస్. ఎస్. కొఠారి ప్రతిపాదించిన కార్ అటెన్షన్ నోటీసుకు సమాధానమిస్తూ పాకిస్తాన్ ప్రభుత్వం ఇండియాకు అందజేసిన సమాచారాన్నిబట్టి 77 మంది భారతీయులు ఇప్పటికీ పాకిస్తాన్‌లో నిర్బంధంలో వున్నారని తెలిపారు.

భారతీయులను నిర్బంధంలో వుంచిన శిబిరాలలో వి పరిస్థితులు చాల అధ్వాన్నంగా వున్నట్టు తెలియవచ్చిందని కూడా ఆయన చెప్పారు.

నిర్బంధితులలో అమాయకులైన కొందరిని విడుదలచేసేటట్టు చూడడానికి తాము ప్రత్యేకమైన ప్రయత్నాలు సాగిస్తున్నట్టు శ్రీ దాగ్లా తెలిపారు.

ముగ్గురు అరబ్ నాయకుల సంప్రతింపులు

కయో, జులై 11— ముగ్గురు అరబ్ నాయకులు జోర్డాన్ రాజు హుసేన్, అల్జీరియా అధ్యక్షుడు బౌమెడియన్, బక్య అరబ్ దేశపు అధ్యక్షులు నాసర్ విన్న రెండున్నర గంటలసేపు సంప్రతించారు.



వాయిదాల పద్ధతిపై ట్రాన్సిస్టర్ రూ 25/. నెలసరి వాయిదా పద్ధతిపై రూ 255/.లు జరీడు చేసే "ఎస్కార్ట్" 3 బ్యాండులు ఆల్ వరల్డ్ పోర్ట్ బుల్ ట్రాన్సిస్టర్ తెచ్చుకోండి. JAPAN AGENCIES. (-77) POSTBOX 1194, DELHI-6.

ఏజంట్లు కావలెను

సుదేష్‌స్యాంట్లు, వర్లింగులు, మరియు టూష్ కాలువలు కమీషను పద్ధతిపై అమ్ముటకు ఏజంట్లుకావలెను. ఉచిత కాంపిల్సుకు అడగండి.

SUDESH TEXTILE MILLS, LUDHIANA.

ఆంధ్ర యూనివర్శిటి నోటిఫికేషన్

1967సెప్టెంబరులో జరుగబోయే ఈ దిగువ పరీక్షలు ఆయా వాటికి తెలిపిన తేదీలలో ప్రారంభమగును. ఈ పరీక్షలకు దరఖాస్తు పెట్టుకొన్న అభ్యర్థులు తాము పెట్టు చేసుకొన్న సెంటర్లకు పరీక్షల ప్రారంభమునకు మూడు రోజుల ముందుగా సరయిన అయిడెంటిఫికేషన్ సర్టిఫికెట్లను చూపించి స్వయంగా ఆయా సెంటర్ చీఫ్ సూపరింటెండెంటు నుంచి వారి హాల్‌టికెట్లను పొందవలెను.

పెట్రోలియేషన్	11.9.67
ఓరియంటల్ టైటిల్స్	11.9.67
బి. ఎ. బి. ఎస్. సి. బి. కాం బి. ఎస్. పి.(హోమ్‌సైన్స్) క్రొత్త రెగ్యులేషన్స్‌మరియు ఆర్. ఆర్ 1 మరియు 3 సంవత్సరాలు)	11.9.67

యూనివర్శిటి ఆఫీసు అనుమతిన

(సం) ఎం. గోపాలకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్.

వాల్తేరు.

బర్మాలోని చైనా వ్యతిరేక ప్రదర్శనలు

మిన్‌హాపట్టణంలో మావో గిడ్డిబొమ్మ దహనం

రంగూన్, జులై 11—ఇక్కడికి మూడు మైళ్ళ దూరంలోగల మిన్‌హా పట్టణంలో విద్యార్థి ప్రదర్శకులు మావో వ్యతిరేక దినదాలను చేస్తూ ఆయన గడ్డిబొమ్మను గత శనివారం కాంబెట్టారని అధికార వార్తా పత్రిక గార్డియన్ నేడు ప్రచురించింది.

మావోవేటుంగ్ బర్మాలోని చైనీయ కమ్యూనిస్టులను ప్రభుత్వ చట్టాలను ఉల్లంఘించేలా ప్రోత్సహించి, రక్తపాతాన్ని సృష్టిస్తున్నారని, తిరుగుబాటు కమ్యూనిస్టులను ఉపయోగించుకుంటున్నారని జనరల్ నెవిన్‌ను విమర్శిస్తున్నారని దాదాపు రెండు వేలమంది విద్యార్థులు ఈ ప్రదర్శనలు జరిపారు.

విద్యార్థులు మావోపై ఈ ఆరోపణలను చేస్తూ, ఆయనకు మరణశిక్షను విధించినట్టు మూడుమార్లు ప్రకటించి మావో బొమ్మను ఎట్టణం మధ్యలో తగులబెట్టారట.

ఇట్టిప్రదర్శనంనే దాదాపు నూరు పట్టణాలలో విద్యార్థులు జరిపి మావోవేటుంగ్ చర్యలను ఖండించారు. పీకింగ్ ప్రభుత్వాన్ని, పీకింగ్ రేడియోను కూడా ఈ విద్యార్థులు ఖండించారు.

గార్డియన్ పత్రిక హెచ్చరిక

బర్మాలో చైనా వ్యతిరేక అహింసాయుత ప్రదర్శనలు చెయిదాటి పోతే పీకింగ్ దానికి దాయిత్వ వహించవలసి ఉంటుందని బర్మా ప్రభుత్వ ఇంగ్లీషు వార్తాపత్రిక హెచ్చరించింది.

ఈరోజులలో ప్రదర్శనలను, ప్రజల ఉద్రేకాలను అదుపులో వుంచడం సాధ్యంకాదని. ఏమైనా అనాంధనీయ సంఘటనలు జరిగితే దానికి చైనా పాలకులే దాయిత్వ వహించవలసివుంటుందని ఈ పత్రిక పేర్కొన్నది.

బర్మాలోఅశాంతి రేకెత్తితే తమ అనుకూల వర్గాలు ప్రయోజనం పొందవచ్చని చైనా ప్రభుత్వం తలచవచ్చని, కాని అట్టి ఆశ చంద్రుడు తమ ఒడిలో రాలిపడితాడన్న ఆశలాంటిదే అవుతుందని గార్డియన్ పత్రిక హెచ్చరించింది. బర్మాలో ప్రస్తుతం సాగే చైనా వ్యతిరేకతకు పీకింగే కారణమని వ్యాఖ్యానించింది.

బర్మాలోని నెవిన్ ప్రభుత్వం

త్వరలో పతనం అవుతుందని పీకింగ్ "పీపుల్స్‌డైలీ" జోస్యం

హాంగ్‌కాంగ్, జులై 11— బర్మాలోని నెవిన్ ప్రభుత్వం చైనా వ్యతిరేక చర్యల మూలంగా త్వరలో పతనం కాక తప్పదని పీకింగ్ "పీపుల్స్‌డైలీ" సంపాదకీయంలో వ్రాసింది.

నెవిన్ ప్రభుత్వం బర్మాప్రజలను అణచడంతోపాటు చైనా జాతీయులను కూడా హింసిస్తూ పెక్కునేరాలను చేయవలసిట్టిందని. తన పొరపాట్లను కప్పిపుచ్చుకొనడానికి ప్రయత్నిస్తున్నదని. రంగూన్‌లోని చైనా రాయబార కార్యాలయాన్ని చుట్టముట్టడానికి సైన్యాన్ని పంపడం పాసిస్టు ప్రభుత్వం మాత్రమే చేయగల్గుతుందని ఈ పత్రిక వ్యాఖ్యానించింది.

ఇంకా పీపుల్స్‌డైలీపత్రిక బర్మా "చైనా" నేపాల్ ప్రభుత్వాలను చైనా వ్యతిరేకతను ప్రోత్సహించుతున్నాయని ఆరోపించింది.

ఈ చైనా వ్యతిరేక ఉద్యమాలను అమెరికా సామ్రాజ్యవాదులు నాపాలియన్ పంస్కరణవాదులు తొడ్పడుతున్నారని కూడా ఈ పత్రిక ఆరోపించింది.

ఆసియా అభివృద్ధి

పీకింగ్ శాంతియుతంగా దోహద మివ్వాలని జాన్సన్ ఆకాంక్ష

వాషింగ్‌టన్, జులై 11— ఆసియా అభివృద్ధికి పీకింగ్ ప్రభుత్వం శాంతియుతంగా తోడ్పడవలెనని తాము ఆశిస్తున్నట్టు అమెరికా అధ్యక్షులు జాన్సన్ మౌఖిక సందేశాన్ని పంపారని వైట్‌హౌస్ నేడు ధృవపరచింది. ఈ మధ్య డమేనియా ప్రధాని మౌరర్ వాషింగ్‌టన్‌కు రాగా ఆయన కలిసినప్పుడు జాన్సన్ ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. డమేనియా ప్రధాని తర్వాత చైనా వెళ్ళారు.

ఉత్తర వియత్నాం శతఘ్ని స్థావరాలపై అమెరికా దాడులు

సైగాన్, జులై 11 —

అమెరికా సప్తమ నౌకదళం విమానాలు ఉత్తరవియత్నాం శతఘ్ని స్థావరాలపై తీవ్రమైన దాడులను ప్రారంభించాయి, కోస్తా వెంటగల స్థావరాలపై ఈ దాడులు ప్రధానంగా కేంద్రీకరింపబడినవి.

ఉత్తర, దక్షిణ వియత్నాంలలో ఇంతవరకు జరిగిన పోరాటంలో అమెరికా 1460 విమానాలను కోల్పోయింది. ఈ విమానాలలో 602 బాంబర్ విమానాలు మిగతావి పోరాట విమానాలు. ఇందులో దక్షిణవియత్నాంలో కూల్చబడినవాని సంఖ్య 191. నష్టమయిన మిగతా విమానాలలో ప్రమాదాల కారణంగా కూలిపోయినవి 667. వియత్నాం యుద్ధంలో నష్టమైన హెలికాప్టర్లు 339. ఇవి కాక ప్రమాదవశాత్తు కూలిపోయిన హెలికాప్టర్లు 574.

అమెరికా రక్షణశాఖ కార్యదర్శి రాబర్ట్ మెక్‌నమారా ఉత్తరవియత్నాంతో కొస్తా ప్రాంతంలో కూడా పోరాటం తీవ్రంకాగల దన్న హెచ్చరికను వ్యక్తంచేశారు.

మేకాంగ్ డెల్టా ప్రాంతంలో 80 వేల వరకు వియత్కాంగ్ గెరిల్లాలు ఉన్నారు, వీరి కర్మాలనన్నికై అమెరికా ఈ ప్రాంతంలో అదనపు బలాలను కేంద్రీకరించేది లేదని తెలియరాలేదు.

నిన్న నిస్సైనిక మండల ప్రాంతంలో అమెరికా సైటర్ విమానాలు, బాంబర్ విమానాలు తీవ్రంగా దాడులు చేశాయి శతఘ్ని స్థావరాలపై 18 సార్లు దాడులను జరిపాయి. ఈ దాడులవల్ల ఐదు పేలుళ్ళు జరిగాయి. వీనివల్ల కల్గిన నష్టమెంతో తెలియరాలేదు.

ఉత్తరవియత్నాం సరహద్దు కేంద్రాలపైకూడా కొన్ని అమెరికా విమానాలు దాడులుచేశాయి.

హానోయ్‌చే కొత్తగా ఆరు అమెరికా విమానాల కూల్చివేత

హాంకాంగ్, జులై 11— ఉత్తర వియత్నాం వేనలు మొన్న మరి ఆరు అమెరికా విమానాలను కూల్చివేసినట్టు హానోయ్ వార్తా సంస్థ వెల్లడించింది. దీనితో అమెరికా కోల్పోయిన విమానాల సంఖ్య 2,086 కు పెరిగినట్టు ఆ సంస్థ పేర్కొన్నది.

హైఫాంగ్ నగరంపై నామహా, హైడ మాంగ్ రాష్ట్రాలపై కొత్తగా అమెరికా విమానాలు విధ్వంసం చేసినట్టు ఆ సంస్థ వివరించింది.

గిరిజనుల సంక్షేమ సాధనకు తగు కృషి

అవసరమైన చర్యలకు ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 11—

రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమ సాధనకు అవసరమైన చర్యలను అన్నింటిని ప్రభుత్వం గైకొనగలదని అసెంబ్లీలో ముఖ్యమంత్రి నేడు హామీ ఇచ్చారు.

శ్రీ పోతులగున్నయ్య ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబిస్తూ, రెండు లక్షల రూపాయలను కేటాయించవలసిందిగా ప్రభుత్వాన్ని గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ అభ్యర్థించారని, ఈ అభ్యర్థనను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని చెప్పారు.

బెల్లానికి బదులు చక్కెర

ఆసుపత్రులలో బెల్లానికి బదులుచక్కెరను వాడవలసినదిగా ఉత్తర్వులను జారీ చేయగలమని ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు డాక్టర్ టి. వి. ఎస్ బలపతి రావుకు తెలియజేశారు.

పొదుపుచేసే కమిత్తం ప్రభుత్వోద్యోగులలో 71 మంది ఉద్యోగులను రిట్రెంచ్ చేశామని శ్రీ ఆర్ సత్యనారాయణ రాజుకు మంత్రి తెలిపారు.

రిట్రెంచ్‌మెంట్

పెద్దూట్లు తరగకుండ, స్ట్రైబల్ అభ్యర్థులను రిట్రెంచ్ చేయడం జరిగినదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శ్రీ తులబండుల నాగేశ్వరరావుకు తెలియజేశారు.

దొంగ కరెన్సీ నోట్లు జీపు ఏషయమైన వార్త

నిజం కాదని అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 11— జూన్ 8వ తేదీరాత్రి గుంటూరు-విజయవాడ రోడ్డు మీద పోలీసు అధికారులు తనిమి పట్టుకొన్నారని జూన్ 12వ తేదీ రెండు దినపత్రిక (విశాలాంధ్రలో)లో ఎదిన వార్తలో గల ఆరోపణలు నిజంకావని ముఖ్యమంత్రి నేడు శాసన సభలో చెప్పారు.

శ్రీ టి. హనుమంతరావు అడిగిన అవ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి పోలీసులు అందజేసిన సమాధానం ప్రకారం అలాటి సంఘటనే అసలు జరగలేదని తెలియజేశారు.

ఈ సంఘటనను గురించి ఆ వార్తా పత్రిక నుంచికూడా దర్యాప్తు చేయాలని, పోలీసులు ఆ వార్తను నిరాకరించినందున వాస్తవాన్ని తెలుసు కొనడానికి ప్రభుత్వం ప్రయత్నించాలని శ్రీ నాగిరెడ్డి సూచించారు.

"విశాలాంధ్రలో ఎన్నో వస్తుతూ వుంటాయి" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

ఆయన ఇలా చెప్పినప్పుడు, ఆ వార్త యథార్థం కానప్పుడు పోలీసులు వెంటనే దానిని ఖండించి వుండవలసిందని కొందరు ప్రతిపక్ష సభ్యులు అన్నారు.

కొందరు కాంగ్రెసువాదులు దానిలో వున్నారనే ఆరోపణ వున్నదనగా, ఈ విషయాన్ని గురించి దర్యాప్తు చేయడానికి రెడ్డి క్లేడర్స్‌లో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని డెమొక్రాటిక్ ఫ్రంట్ ఉపనాయకుడు శ్రీ బి, రత్న సభావతి సూచించగా ముఖ్యమంత్రికి, శ్రీ రత్న సభావతికి వాగ్యుద్ధం జరిగింది.

ముఖ్యమంత్రి "మీ తెవడు?" అని ప్రశ్నించగా, శ్రీ రత్న సభావతి "తమ తెవడు?" అని అన్నారు.

"మనం ఎవరమో ప్రపంచం అంతటికి తెలుసునని కూడా ఆయన అన్నారు.

అంతకుముందు శ్రీ టి. నాగిరెడ్డి అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ, ముఖ్యమంత్రి గత మే నెలలో అనంతపురంలో ఒక ఆస్పత్రిలోహోటల్ క్లీనర్‌కర్మ మృతిని గురించి పోలీసు విచారణ కోసం ప్రభుత్వం ఎదురుచూస్తున్నదని చెప్పారు.

ఇంజనీర్‌లలో నిరుద్యోగం

అసెంబ్లీలో మంత్రి శ్రీ టి. వి. రాఘవులు వివరణ

హైదరాబాద్, జులై 11 — మన రాష్ట్రం అవసరాల ప్రాతిపదికపైననే ఇంజనీరింగ్ సంస్థలలోకి అడ్మిషన్లు జరగడం లేదని చేశం అవసరాలనుకూడా పరిగణనలోకి తీసుకో వలసి వుంటుందని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ టి. వి. రాఘవులు అసెంబ్లీలో విన్న చెప్పారు.

కాల్ అటెన్షన్ తీర్మానానికి జవాబుగా మంత్రి ఒక ప్రకటన చేస్తూ, రాష్ట్రంలో ఇంజనీరింగు నిర్బంధికి ఉద్యోగాలు కల్పించడంలో ప్రస్తుతం మాంద్యం ఏర్పడిన మాటా వాస్తవమేనని, దీనికి కారణం రాష్ట్రంలో పారిశ్రామిక కార్యకలాపాలు మందగించడమేనని చెప్పారు.

కొన్ని ప్రభుత్వశాఖలలో, ఇంజనీరింగ్ నిర్బంధిని తగ్గించడం జరిగినదని, వాస్తవంగా ఎంతమంది ఇంజనీర్లు నిరుద్యోగులో చెప్పడం కష్టమని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయం రాష్ట్రమైనందున, రాష్ట్రంలోని ఇంజనీర్లందరికీ ఉద్యోగాలు కల్పించడం అసాధ్యమని ఆయన వివరించారు.

ప్రస్తుతం నిరుద్యోగం వర్తిస్తున్నవారు ఇంజనీరింగ్ కాలేజీలోను, వారికెక్నికల్ కోర్సులను అడ్మిషన్లను పరిమితం చేయవలసి, అయిదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో దేశంలో పారిశ్రామిక కార్యకలాపాలు విస్తృతం కాగలవని, అప్పుడు వీరందరికీ ఉద్యోగాలు దొరకగలవని మనం ఆశించవచ్చునని ఆయన అన్నారు.

నాగార్జునసాగర్‌పై కేంద్ర మంత్రి ప్రకటన

రాష్ట్రప్రభుత్వం వ్యతిరేకించాలని అసెంబ్లీలో వావిలాల హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 11— నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై విన్న లోకసభలో కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు చేసిన ప్రకటనను శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేడు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కొనివచ్చారు.

ఈ విషయాన్ని శాసనసభలో ప్రస్తావించి శ్రీ వావిలాల అది ప్రమాదకరమైనదని, రాష్ట్ర ప్రభుత్వం దానిని వ్యతిరేకించాలని హెచ్చరించారు.

ఈ విషయం పరిశీలించబడుతుందని ఇరిగేషన్ మంత్రి సిద్ధారెడ్డి తెలియజేశారు.

గుంటూరు జిల్లాకు అమెరికా ఎరువులు

12,718 టన్నుల విడుదలకై ఉత్తర్వులు జారీ

గుంటూరు, జులై 11 — గుంటూరు జిల్లాలో 1967-68 వ సంవత్సరం మాగాణి పని, మెట్టపని, జొన్న, కొర్ర పంటలకు 12,403 టన్నుల అమోనియం సల్ఫేట్‌ను, 225 టన్నుల కాల్షియం అమోనియం నైట్రేట్‌ను విడుద

సాంఘికరంగంలో మహిళల పురోగతి

ఇనుమడించవలెనని సత్తెనపల్లి సభలో శ్రీమతి కొత్త లక్ష్మీరఘురామ్ అభిభాషణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి). సత్తెనపల్లి, జులై 11— ప్రయోజనకరమైన, నిర్మాణాత్మకమైన సాంఘిక కార్యక్రమాలను కొనసాగించడం ద్వారా మహిళలు పురోగమించ వలెనని నిన్న ఇక్కడ జరిగిన సభలో శ్రీమతి కొత్త లక్ష్మీరఘురామ్ అభిభాషించారు.

తాలూకా మహిళా సమాజం మహాసభకు ప్రముఖ సంఘ సేవకురాలు, రచయిత్రి, అఖిల భారత మహిళాసమాజం కార్యదర్శి శ్రీమతి లక్ష్మీరఘురామ్ అధ్యక్షత వహిస్తూ, బరోసా ఖండంలో ముఖ్యంగా పోషణను దేశంలో స్త్రీ జాతి పురోగమనం ఎంతో సంతృప్తికరంగుండడమేగాక అంతర్జాతీయ మహిళా ఉద్యమానికి ఆదర్శకంగా కూడ ఉన్నదని, ఫిన్లాండ్ దేశపు స్త్రీ సాధించిన ప్రగతి ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తుందని, మన దేశంలో మహిళలకు విద్యాలయాలలో, ఉద్యోగాలలో రిజర్వేషన్స్ చిన్నంచే ఏస్థానంలో పురుషులకు రిజర్వేషన్ చేయమన్నారని, రానున్న 'నారీయుగ'ానికి ఇది నాందీ ప్రస్తావనగా భావించవలెనని పలికారు.

అనంతరంగావస్తున్న మహిళాఅధికారులు, హిందూదేశపు అధికారి శ్రీమతి రెడ్డి డిప్యూటీ డైరెక్టరు ప్రసంగిస్తూ ఈ దేశ స్త్రీజాతి దీనావస్థకు కారణమనే వాదాన్ని శ్రీమతి లక్ష్మీరఘురామ్ ఎత్తిచూపిస్తూ "ఇంగ్లండ్, ఇండోనేషియాలో స్త్రీ భారత స్త్రీ ఉన్నస్థితిలోనే ఉన్నది. చారవలో ఆమె వ్యాపార రంగాన్ని ఆక్రమించినది. ఆర్థిక రంగంలో ప్రగతిని సాధించినది. సమానకార్య రంగమునందక్కగా నిర్వహిస్తున్నది. అక్కడి కూడుమనకు పున్నచేమకాదారాలు వున్నాయి మనలాంటి కుటుంబవ్యవస్థే వున్నది" అన్నారు.

తెలుగుదేశపు మహిళ కావాలనుకొంటున్న హక్కులతోపాటు బాధ్యతల నిర్వహణలో కూడ విశేష శ్రద్ధాసక్తులను చూపి మహిళా సమాజాలను రంగా నెలకొల్పవలెనని శ్రీమతి లక్ష్మీ రఘురామ్ సూచించారు.

ఉదయం మహాసభ ప్రాంగణంలో శ్రీమతి రాజ్యలక్ష్మి కృష్ణానందం జాతీయ ఎజాక్రమిష్ట కొమిచి సాదుపమ్మ సేవా సదనం విద్యార్థినులు నమర్పించిన ఏకాత్మ వందనాన్ని స్వీకరించారు.

మహాసభను ప్రారంభించిన శ్రీమతి త్రిపురనేని సాదుపమ్మ గుంటూరుజిల్లా మహిళోద్యమం పరిణతిని సమీక్షించి, ఆంధ్రదేశంలో మహిళా ఉద్యమం ఏమేమ ఎదిగిపున్నదని, జత్యాహవంతులయిన యువతులు ఈ ఉద్యమంలో నిర్మాణయుతంగా కృషి చేయవలెనని కోరారు.

శ్రీయుతులు దేవియర్, ఆన్ కవితా గానం చేసిన పిదప శ్రీమతి టి. సుందరీ బాయి వందన సమర్పణం కావించారు. సాదుపమ్మ సేవాసదనం బాలికలు వైజ్ఞానిక ప్రదర్శన లిచ్చారు.

శ్రీమతి త్రిపురనేని సాదుపమ్మ అధ్యక్షులు, శ్రీమతి టి. రాజ్యలక్ష్మి కృష్ణానందం శ్రీమతి పి. రామాబాయమ్మ ఉపాధ్యక్షులు, శ్రీమతి గోగినేని సావిత్రి కోశాధికారి. శ్రీమతులు కందిమళ్ళ అంజమ్మ, కొనకంచి బుజ్జమ్మ, టి. సుందరీబాయి, కటమూరి ఇందిరలక్ష్మమ్మ, పిల్లాటి లక్ష్మీనరసమ్మ, మోదుగుల శ్రీరామమ్మ, టి. జానీబాయి, చింతాబత్తిని దయామణి, కొదాలి ఉమా మహేశ్వరి, గద్దె మహాలక్ష్మి కార్యవర్గం నారాయణమూర్తికి ఒకటవ తేదీన వివాహం పట్టుబడ్డ తాలూకా మహిళా సమాజాన్ని జరిగినది. కొత్తగా ఎన్నుకొన్నారు.

బీహారు క్షామ నివారణ సంఘం

అనంతపురంలో ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అనంతపురం, జులై 11 — ఆంధ్ర ప్రదేశ్‌లో జిల్లాలవారిగా బీహారు క్షామనివారణ కమిటీలు ఏర్పాట్లకు వైస్రాయ్ శ్రీ ప్రభాకరీజీ మొన్న ఇక్కడికి వచ్చి కొంతమంది పెద్దలను కలుసుకున్నారు. 25 మందితో బీహారు క్షామ నివారణ కమిటీని ఎన్నుకొన్నారు.

ప్రథమ సమావేశం 18వ తేదీన జరుగుతుందని జిల్లాకలెక్టరు కమిటీకి అధ్యక్షునిగా వుండడానికి సమ్మతించారని తెలియజేశారు.

సమావేశ కర్తగా శ్రీ జి సోమిరెడ్డి నియమించారు.

నిజామాబాద్ జిల్లా సంఘం సమావేశం

నిజామాబాద్, జులై 11— 'బీహార్ రిలీఫ్ కమిటీ' నిజామాబాద్ జిల్లా శాఖ సమావేశం. కలెక్టరు శ్రీ టి. ఎల్. శంకర్ అధ్యక్షతన ఇటీవల జరిగినది. ఇప్పటివరకు 933 సంచుల నియ్యం వసూలు చేశారని. ఈ నెలలోగా రెండు వేల సంచుల నియ్యం వసూలుచేయ నిర్ణయించారని. నగదు రు. 20 వేలు వసూలు అయినవని కమిటి కనీసం శ్రీ బద్దువాయి వెల్లడించారు.

చింతలపూడి సమితి

చింతలపూడి జులై 11— చింతలపూడి పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ కొటారి వెంకటరత్నారావు. వి. డి. ఓ సమితిసిబ్బంది వివిధ గ్రామాలలో పర్యటించి బీహారు క్షామనివారణ నిధి నిమిత్తం 88 బస్తాల ధాన్యం, ఎనిమిది బస్తాల నియ్యం నాలుగు వందల రూపాయల నగదు వసూలు చేసి అందువలేదిన తాడేపల్లిగూడెం పురోగ కార్యాలయానికి పంపించారు.

వివాహ మహోత్సవాలు

తాపేశ్వరం జులై 11 — రామచంద్రపురం తాలూకా ఎలిగోరుకు చెందిన శ్రీ రెడ్డి సత్తిరాజు ఏకైక పుత్రుడు చిరంజీవి పట్టాభి రామారావు చౌదరికి, ఎండలపాకకు చెందిన శ్రీ వాలదాస వెంకటరావు ద్వితీయ పుత్రిక సౌభాగ్యవతి జయమంగళి దేవికి ఒకటవ తేదీన వివాహం జరిగినది.

తాపేశ్వరం. జులై 11 — శ్రీ దేవి లక్ష్మీపతిరావు అధికారి పుత్రిక సౌభాగ్యవతి రాధా మంగతాయికి కాకినాడ తాలూకా కాపారం ప్రముఖులు శ్రీ మతు సూర్యనారాయణ ద్వితీయ కుమారుడు చిరంజీవి సత్య మహేశ్వరి, గద్దె మహాలక్ష్మి కార్యవర్గం నారాయణమూర్తికి ఒకటవ తేదీన వివాహం పట్టుబడ్డ తాలూకా మహిళా సమాజాన్ని జరిగినది. కొత్తగా ఎన్నుకొన్నారు.

గుంటూరుజిల్లా రాజాపేటలోని అప్పర్ ప్రయిమరీ స్కూలు భవనానికి శ్రీ కాసు వెంగళరెడ్డి ప్రారంభోత్సవం చేశారు

రాజాపేట పాఠశాలకు నూతన భవనం

శ్రీ వెంగళరెడ్డిచే ప్రారంభోత్సవం

చింతలూరిపేట, జులై 11— రాజాపేటలో శ్రీ దేవిశెట్టి రామయ్య, చింతపల్లి నరసింహం అప్పర్ ప్రయిమరీ స్కూల్ నూతన భవనానికి ప్రారంభోత్సవం మొన్న రాజ్యసభ సభ్యులు శ్రీ కాసు వెంగళరెడ్డి జరిపారు. ఈ సందర్భంగా నాదెండ్ల బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఆర్. నరసింహారెడ్డి డిప్యూటీ డైరెక్టరు ప్రసంగిస్తూ ఈ పాఠశాల పిల్లలు అందరు సందర్భంగా నరసరావుపేట డిప్యూటీ కలెక్టరు శ్రీ పి. ఎస్. వి. కె. కర్మ అధ్యక్షతన విద్యోత్సవ సభ జరిగినది.

ఇక్కడ హైస్కూల్ నిర్మాణానికి కీర్తి శేషులు శ్రీమతి చివుకుల మహాలక్ష్మమ్మ రు. 30 వేల విలువగల భూమిని కమిటీ వారికి స్వహస్తాలతో దానం చేశారు. దాని నిర్మాణానికి ప్రభుత్వం అనుమతించవలసినదిగా సర్పంచ్ శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి తమ స్వాగతోపన్యాసంలో విజ్ఞప్తి చేశారు.

రాజాంపేటలో బాల్వాడీ పెంటరుకు కూడా ప్రారంభోత్సవం చేశారు. శ్రీ నరసింహారెడ్డి తమకు జరిగిన సత్కారానికి సముచితంగా సమాధానం చెప్పారు. మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మద్ది రంగారావు వందనసమర్పణంతో సభముగిసినది.

రాజాంపేట శివారు కోట మద్దిరాలలో సామాజికరేడియో నిలయకేంద్రానికి నిలయం ప్రారంభోత్సవం చేశారు.

విజయవాడలో కలరా వ్యాప్తి

ఒక స్త్రీ మరణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ, జులై 11— ఇక్కడి పీతన్నపేటలో కలరా వ్యాపించినట్లు తెలియవచ్చినది. కలరా పోకి ఒక స్త్రీ మరణించినది.

కలరా పోకిన స్త్రీకి ప్రభుత్వం అనుమతితీసుకువెళ్ళగా, అనుమతిలో అమెను చేర్చుకొనడానికి డాక్టర్లు నిరాకరించినట్లు తెలుస్తున్నది.

కలరా రోగులకు తగు వైద్య సహాయం పత్రికలే అందేటు ప్రభుత్వం. ప్రజారోగ్య శాఖవారు చర్యలు తీసుకోవలసిన అవసరమని భావిస్తున్నారు.

శ్రీ పద్మమూడి హేమాంబరదాసు ఆకస్మిక మరణం

పామర్రు, జులై 11— కృష్ణాజిల్లా పామర్రు హైస్కూల్‌లో చిరకాలంగా క్రాఫ్ టీచరుగా పనిచేస్తున్న శ్రీ పద్మమూడి హేమాంబరదాసు నిన్నరాత్రి 2.30 గంటలకు హృద్రోగంవల్ల ఆకస్మికంగా మృతి చెందారు.

ఆయన మృతికి సంతాపసూచకంగా పాఠశాలను మూసివేశారు. పెక్కుమంది పాత విద్యార్థులు, స్థానిక ప్రముఖులు శ్రీ దాసు మృతికి తమ సానుభూతి ప్రకటించారు.

శ్రీ హేమాంబరదాసు విద్యార్థుల గౌరవ ప్రపత్తులను పొందిన ఉపాధ్యాయులు. ఆయన అనేక సాంఘిక, సాంస్కృతిక కార్యక్రమాలలో చురుగా పాల్గొనేవారు.

మచిలీపట్నంలో శ్రీ తుర్లపాటి వెంకటేశ్వరరావు మృతి

మచిలీపట్నం, జులై 11— 1934 సెప్టెంబరు నుంచి 30 సంవత్సరాలపాటు వరసగా మచిలీపట్నం మునిసిపల్ కౌన్సిలర్‌గా పనిచేస్తున్న శ్రీ తుర్లపాటి వెంకటేశ్వరరావు పదవ తేదీ మధ్యాహ్నం గొడుగుపేటలో తమ స్వగృహంలో మరణించారు.

ఈయన కొంతకాలం నుంచి అస్వస్థులుగా వుంటున్నారు. ఈయనకు భార్య వున్నది.

పురపాలకసంఘం సమావేశాలలో ఆయన ఇండిపెండెంటు సభ్యులుగా ఒక్కరయినప్పటికి సమర్థవంతంగా వ్యవహరించేవారు.

నిటిజన్స్ పంటి పదవ తేదీ సాయంత్రం రాజస్టువన్ పేటలో బహిరంగసభను జరిపి శ్రీ తుర్లపాటి వెంకటేశ్వరరావు మృతికి సంతాప తీర్మానాన్ని చేసింది. ఈ సభకు శ్రీ లక్ష్మీపతిశాస్త్రి అధ్యక్షత వహించారు.

అకివీడు కోపరేటివ్ రూరల్ బ్యాంకి

నూతన పాలకవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఆకివీడు, జులై 11— పంచాయతీ సమితి సహకార విస్తరణాధికారి శ్రీ ఎం. డి. గయాజుద్దీన్ నిర్వహణలో ఆకివీడు కోపరేటివ్ రూరల్ బ్యాంకి ఎన్నికలు మొన్న ఏకగ్రీవంగా జరిగాయి. శ్రీ పులవర్తి వెంకటసుబ్బారావు జమీందారు ప్రసిడెంటు, శ్రీ నంద్యాల సీతారామయ్య వైస్‌ప్రసిడెంటు, శ్రీయుతులు పాపోలు వెంకట్రామయ్య, బొమ్మారెడ్డి రామకోటిరెడ్డి, కొల్లి వెంకటరెడ్డి, కానూరి అప్పారావు, తోట సత్యనారాయణ, ముత్యాల చినకోటామయ్య, కమ్ముల కృష్ణమూర్తి డైరెక్టరులుగా ఎన్నికయారు.

రూరల్ బ్యాంకి సెక్రటరీ శ్రీ డి. సత్యనారాయణ సభ్యులకు అభినందనలు తెలిపారు.

ఆలమూరు సహకార భూమి తనఖాబ్యాంకి పాలకవర్గం

ఆలమూరు, జులై 11— ఇటీవల సహకారభూమి తనఖాబ్యాంకి మహాజనసభ సెక్షన్ ఆఫీసు శ్రీ పి. సూర్యనారాయణాచార్యులు అధ్యక్షతన జరిగినది. ఈ కింది నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు: శ్రీ కందర్ప సూర్యనారాయణ ప్రెసిడెంటు, శ్రీ పెనుమర్తి వాసారావు వైస్ ప్రెసిడెంటు, శ్రీ నరసింహదేవ పేరిశెట్టి సెక్రటరీ. శ్రీయుతులు కొరిపెల్ల పిల్లాజి, వల్లూరి రామకృష్ణ చౌదరి, అత్కూరి సూర్యనారాయణ, కొర్ల రాజు, కర్రెద్ద సూర్యనారాయణమూర్తి అడబాల రామన్న డైరెక్టరు.

నాగార్జునసాగర్ వద్ద శ్రీ మురార్జీ కార్యక్రమం

గుంటూరు జులై 11— ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ 15వ తేదీ సాయంత్రం 5.45 గంటలకు వరంగల్లు నుంచి నాగార్జునసాగరానికు వస్తారు. ఏడు గంటలకు నాగార్జునసాగర్ డామ్ వద్ద చిల్డ్రన్ వార్డుకు ప్రారంభోత్సవం చేస్తారు.

16 వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ బుద్ధవనం పథకానికి ప్రారంభోత్సవం చేస్తారు. 9.30 నుంచి 12.30 గంటలవరకు నాగార్జునసాగరి అనకట్ట, కాలవలను సందర్శిస్తారు. సాయంత్రం రెండు గంటలకు హైదరాబాద్ వెడతారు.

కృష్ణాజిల్లాలో ధాన్య సేకరణ ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, జులై 11— కృష్ణాజిల్లాలో ధాన్య సేకరణ కార్యక్రమం నిన్నటి నుంచి ప్రారంభమయిన.

60 వేల టన్నుల ధాన్య సేకరణకు టార్గెట్ నిర్ణయించినట్టు జిల్లా సప్లయి ఆఫీసరు శ్రీ ఎస్. బాలాజీసింగ్ తెలియచేశారు.

1800 బస్తాల ధాన్యం పట్టివేత

బందరు, జులై 11— దివిసీమ తాలూకా కాటూరులో ఒకరు అక్రమంగా నిలవచేసిన మొదటి పంట తాలూకు, 1,800 బస్తాల అక్కుళ్ళ ధాన్యాన్ని అధికారులు ఈ వారంలో పట్టుకుని బారసరకారానికై మిల్లులకు తరలించారు.

జిల్లా సప్లయి ఆఫీసరు శ్రీ ఎస్. బాలాజీ సింగ్, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ కె. సత్యరాజు, సివిల్ సరఫరా తహశీల్దారు శ్రీ సిహోదరం నాయకత్వాన ఈ దాడి జరిగినది.

పంచదార సరఫరా

బందరు, జులై 11— ఇక్కడి 80 మంది పంచదార వర్తకులకు బాండ్లు వ్రాయించుకుని పంచదారను సరఫరా చేశారు. నెలలో మామూలుగా మూడు పర్యాయాలు ఇచ్చే పంచదార ఇప్పుడు రెండుసార్లుమాత్రమే వారికందార్లకు ఇస్తారని తెలుస్తున్నది.

బందరు రోటరీక్లబ్బు

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, జులై 11— స్థానిక రోటరీ క్లబ్బు నూతన కార్యవర్గం సభ్యుల అధికార స్వీకరణోత్సవం మొన్న పురమందిరంలో ఘనంగా జరిగినది. జిల్లా పోలీసుఅధికారి శ్రీ టి. పార్థసారథి ప్రధాన అతిథిగా పాల్గొంటూ, ఉద్యోగధర్మంవల్ల అంతగా ప్రజా సంబంధాలు తమకు లేవని, అయితే, ఇలాంటి సభలలో పాల్గొనడంచేత ఆ సంబంధాలు తమకు ఏర్పడుతాయని భావిస్తున్నానని చెప్పారు.

శ్రీ తురగా వెంకటరావు అధ్యక్షత వహించారు.

నూతన కార్యవర్గం: సర్వశ్రీ జి. వి. గన్నయ్య చెట్టి అధ్యక్షులు, డాక్టరు టి. టి. సుబ్రహ్మణ్యేశ్వరరావు ఉపాధ్యక్షులు, తట వర్తి రాజా కార్యదర్శి. ఎ. రాంజీరావు సంయుక్త కార్యదర్శి. కె. వి. వి. నారాధి కోశాధికారి, పి. ఎస్. రంగస్వామి స్టాండింగ్ ఎడిటర్స్: టి. వెంకటరావు మాజీ అధ్యక్షులు, డైరెక్టర్లు: ఎల్. ఎ. ఎస్. పాండురంగారావు, పి. ఎస్. నరసయ్య, డాక్టర్ ఎం. సుబ్బారావు, సి. హెచ్. రామస్వామినాయుడు, టి. ఉమామహేశ్వరరావు, పి. వి. రామకృష్ణశాస్త్రి

పెడనలో ఖండసారి చక్కెరను అధిక ధరకు అమ్మిన వ్యాపారి అరెస్టు

మచిలీపట్నం, జులై 11— పెడనకు చెందిన ఒక ప్రముఖ వర్తకుడు ఖండసారి చక్కెరను విశ్వ అడు రూపాయల ధరకు అమ్మినట్లు నోటికి ప్రత్యేక నర పరిశోధకశాఖ పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. నరసింగరావు పదవ తేదీన అరెస్టుచేశారు. కంట్రోలు ధర కిలో రు 2.40 లు.

రేపల్లె చేనేత పనివారల సత్యాగ్రహం

213 మంది అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రేపల్లె, జులై 11— రేపల్లె చేనేత పనివారల కాంగ్రెస్ సత్యాగ్రహం ప్రారంభించి నేటికి 13 రోజులయింది. మూడవ తేదీనుంచి రేపల్లె తాలూకా కార్యాలయం ముందు పికెటింగ్ చేసినందుకు 191 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

తాలూకా ఆఫీసువద్ద పికెటింగు జరిపిన 22 మంది సత్యాగ్రహులను పదవ తేదీన రేపల్లె పోలీసులు అరెస్టు చేశారు.

కోర్కెలు నెరవేరేవరకు సత్యాగ్రహం పెద్ద ఎత్తున కొనసాగిందదిడుచుదని కార్యాచరణ సంఘం కార్యదర్శి శ్రీ కొన్నెదుల దేవప్రకాశరావు "ఆంధ్రజ్యోతి" విలేకరితో పేర్కొన్నారు.

పాండవులకు బ్రహ్మోత్సవాలు

గూడూరులో ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, జులై 11— శ్రీకృష్ణ ధర్మరాజ భీష్మార్జున నకుల, సహదేవ ద్రౌపది బ్రహ్మోత్సవాలు ఇక్కడ తొమ్మిదవ తేదీన ప్రారంభమయాయి. ఇవి 22 రోజులపాటు వేడుకలు, అలంకరణలు, హరికథలు, పురాణాది కాలక్షేపాలతో వైభవంగా జరుగనున్నాయి.

ఇక్కడి శ్రీ ధర్మరాజస్వామి దేవస్థానం అతి పురాతనమైనది. ఈ క్షేత్రంలో అనాదిగా బ్రహ్మోత్సవాలు, ధర్మరాజ తిరునాళ్ళు పేరుతో ప్రతి 13 సంవత్సరాలకు ఇరవై రెండు రోజులు జరుపుతున్నారు.

1949 తరువాత మరల ఇప్పుడు ఉత్సవాలు జరుగుతున్నాయి. శ్రీయుతులు బొమ్మిరెడ్డి రమణారెడ్డి ప్రెసిడెంటు, సిద్ధారెడ్డి వెంకట్రామిరెడ్డి వైస్‌ప్రెసిడెంటు వేమిరెడ్డి రామ రాఘవరెడ్డి సెక్రటరీ, ఇండి రాధాకృష్ణారెడ్డి జాయింటు సెక్రటరీ పి. కన్నయ్య కోశాధికారి మరి 60మంది సభ్యులతో ఏర్పాటయిన కమిటీవారు భారీ ఎత్తున దీనిని జరిపించడానికి పూనుకున్నారు.

శ్రీ ధర్మరాజస్వామి దేవస్థానంనెల్లూరుకు తూర్పున ఆంధ్రప్రదేశ్‌లోని పి జిల్లాలో, ఎక్కడా లేదని, తొమ్మిదవ తేదీన గుడూరు వహ్నికుల క్షత్రియ బృందం వారు అంకురార్పణం, ధ్వజారోహణం మొదలైనవాటిని జరిపించారు. వేలాది మంది భక్తులు వస్తున్నారు. సుమారు లక్షన్నరమందికి పైగా యాత్రికులు రావచ్చునని అంటున్నారు.

మునిసిపల్ సెక్రటరీ, స్పెషల్ ఆఫీసరు శ్రీ ఎ. సుందర రాజన్ యాత్రికుల సౌకర్యార్థం అదనపు ప్రజారోగ్య సిబ్బందిని నియమించారు. పోలీసు బందోబస్తు కట్టుదిట్టంగా వున్నది.

విజయవాడలో డయినేజి పన్ను

అధికారులతో గృహ యజమానులసంఘంవారిచర్చలు

విజయవాడ, జులై 11— మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు, సెక్రటరీ, ఇతర అధికారులతో ఎనిమిదవ తేదీన శ్రీ వెలిగేటి రామయ్య నాయకత్వాన, గృహయజమానుల సంఘం తరుపు శ్రీయుతులు కె. వి. ఎస్. ఆదిధాసులు, బొడ్డపాటి సత్యనారాయణ, మల్లెల శ్రీరామమూర్తి, అనుమాల వెంకట శ్రీరాములుశెట్టి, దూబగుంట రాధాకృష్ణమూర్తి, నందివాడ ఉమామహేశ్వరరావు, డాక్టరు దమ్మాలపాటి రామారావు మొదలైన లక్ష్మీనారాయణ, వణుకూరి వెంకట సుబ్బారావు నూతనంగా తయారు చేసిన డ్రయినేజి పన్ను విధానంనలను గురించి చర్చించారు.

21 వ తేదీ సాయంత్రం తిరిగి చర్చించడానికి ఉభయులు అంగీకరించారు.

విజయవాడ గృహ యజమానుల సభను 16 వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు గాంధీనగరం హిందూ హైస్కూలులో జరిపి గృహ యజమానుల అభిప్రాయాలను తెలిసికోవడానికి గృహయజమానుల సంఘం వారు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఆంధ్ర ఆర్టు థియేటర్

నూతన కార్యవర్గం ఎన్నిక

విజయవాడ, జులై 11— రెండవ తేదీ సాయంత్రం శ్రీ గరిపాటి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన శ్రీ వేదిరెడ్డి హనుమంతరాయ గ్రంథాలయ వైజ్ఞానికశాఖ ఆంధ్ర ఆర్టు థియేటర్ వార్షిక సర్వసభ్య సమావేశం ఎన్నుకొన్న నూతన కార్యనిర్వాహకవర్గం కొమ్మినేని తేదీ సాయంత్రం సమావేశమై శ్రీ ఎం. ధర్మారావును కార్యదర్శి, శ్రీ జి. వి. రామరాజును కోశాధికారిగా ఎన్నుకొన్నారు. శ్రీయుతులు ఓ. బాబూరావు, ఎం. పురుషోత్తం, ఎం. వి. సత్యనారాయణరావు నూతన కార్యవర్గం సభ్యులు.

శ్రీ కొడాలి అవిశేషయ్య, శ్రీ జి. జగన్నాథరావు గ్రంథాలయ ప్రస్తుత ప్రతినిధులు.

శ్రీ జి. వి. రామరాజు కార్యనిర్వాహక వర్గం సమావేశానికి అధ్యక్షత వహించారు.

కేరళలో మునిసిపలు ఉద్యోగులకు పెన్షన్ స్కీమును వర్తింపజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించినట్టు విద్యుచ్ఛక్తి మంత్రి వార్త.

ఐదు వేల జనాభాకు 75 కిలోల చక్కెర

మంటాడలో చౌక నియ్యం డిపో మూసివేత కూడా

("ఆంధ్రజ్యోతి విలేకరి")

మంటాడ, జులై 11— కృష్ణాజిల్లా మంటాడ జనాభా సుమారు అయిదు వేల. ఇంత జనాభాకు నెలకు కోటాగా ఎంత దార 75 కిలో గ్రాములు మాత్రం కాంట్రాక్టు చేశారు. ఈ 75 కిలోలను ఎవరికి వందలో తెలియక ఎంతదార దీనిని తికమకపడుతున్నారు.

బెల్లం కూడా వీటి నాణ్యతను రూపాయలు అమ్ముకున్నారు. బెల్లం కొనలేక. ఎంతదార దొరకక నానా బాధలు పడుతున్నారు ఎంతదార మిల్లు ఈ గ్రామానికి మైలు దూరంలో వుండి కూడా ఇన్ని బాధలు పడవలసివస్తున్నది.

దెబ్బకు పండించే రైతులకు మిల్లువాడు కిలో కంటె ఎక్కువ ఇవ్వడం లేదు.

గత సంవత్సరం ఈ గ్రామంలో నియ్యం చౌక డిపోను ప్రారంభించి కొన్నిరోజులు మాత్రం నిర్వహించారు. మరల దాటి నియ్యం సరఫరా లేక మూసివేశారు సామాన్యప్రజలు నియ్యంకొరకక. దొరికిన అడ్డ రు 2.50 కి కొనలేక నానాబాధలు పడుతున్నారు.

ఇంట్ల లెక్కలు వేసుకొని కార్డు నినంపెట్టి ప్రతివారికి వందదార. నియ్యం దొరకేట్టు ఏర్పాట్లుచేయవలసినదిగా కోరుతూ అధికారులకు పంతకాలు పేకరించి మహజర్లు పెట్టుకొంటున్నారు.

పొన్నూరులో చక్కెర కిలో అయిదు రూపాయలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పొన్నూరు, జులై 11 — నవంబరు నెల దదార కోటా సరకు 17 వ తేదీనాటికి చేరినప్పటికి కార్డు హోల్డర్లకు ఈనెల మొదటి వారం చివరివరకు ఇవ్వలేదు. సేల్స్ అథారిటీ అందుకోవడంలో విపరీతమైన ఆలస్యం జరిగినందున సరకు పంపలేదు. మామూలు కోటాలో మూడవవంతు మాత్రమే వచ్చిందని రెవిన్యూ అధికారులు చెప్పారు.

వివాహాలకు ఇతర ముఖ్యకార్యక్రమాలకు ప్రత్యేక పర్మిట్లు ఇచ్చేందుకు నిల్వచుంచిన డిమ్యీ స్టాక్ బంగోలుకు తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలుస్తున్నవి. జిల్లా కలెక్టరు ఒకసారి నిర్ణయించిన పద్ధతికి ఇది విరుద్ధమని కూడా అంటున్నారు. "స్పెషల్ సర్కిల్లపై ఇచ్చే సరకులేదు" అనేటట్టయితే స్థానిక డిప్యూటీ తహసీల్దారు ఇస్తున్నారు.

ఎసిబిదిల పాలలోను, రోగులకు తాము జిల్లాను వాడుకునే దుస్థితి కలిగినదని కొందరు మాట చెబుతున్నారు. సందదార కరవు కారణంగా కొన్ని కాఫీ హోటల్స్‌ను మూసివేయనున్నారు.

దాదాపుగా చక్కెర ధర ప్రస్తుతం కిలో అయిదు రూపాయల వరకు వున్నది.

శ్రీ ఎస్. చంద్రయ్య పదవీకాలం పొడిగింపు

మహబూబ్‌నగర్, జులై 11 — హైదరాబాద్ సెంట్రల్ జైలులో ఖైదీలకు నివరించే నలహా సంఘానికి అనధికార సభ్యునిగా, 1955 హైదరాబాద్ నిబంధనల 706 (బి) (1) నిబంధనకింద శ్రీ ఎస్. చంద్రయ్యను ఆంధ్రప్రదేశ్ గవర్నరు నియమించారు.

వర్గీకృత ప్రకటనలు

పరిశ్రమ

కాటన్‌బోర్డు అట్టపెట్టెలు తయారు చేయు ఇండస్ట్రీ వాయిదాపద్ధతిని అమ్మకమునకు గాని, అద్దెకుగాని, బాటాల పద్ధతిగాని కలదు. నెలకి రూ 10,000/- తక్కువ కాకుండా విక్రయాలు వచ్చును. వివరములకు బాక్సు నెం. 1038 C/o ఆంధ్రజ్యోతికి వ్రాయండి.

కావలెను

చిన్నయా మిదనీ విద్యాలయము, నందిగామ కిండర్ గార్టెన్, సెకండరీ గ్రేడ్ ట్రెయినింగు మంచి మాడ్యులతో పాటు అయి సంగీతము, చిత్రలేఖనములో నేర్పుగలిగిన హైందవ మహిళ కావలెను. ప్రభుత్వ పనేళ్ళు ఇవ్వబడును. పూర్వపు అనుభవమును తెలుపవలెను.

డాక్టర్ వెదురూపు తిరుమలరావు
కార్యదర్శి.

పెండరునోటీసు

పంటపాల పంచాయతీ

కృష్ణాజిల్లా దివి తాలూకా పంటపాల గ్రామ పంచాయితీకి యీ క్రింది ఉదహరించిన ఉదయమీదట గిరి నిమిత్తం పైపులు సప్లయి చేయుటకుగాను వేలవేసిన పెండర్లు ది 17.7.67 తేదీ సాయంత్రం గం 3.00 వరకు పంచాయితీ కార్యనిర్వాహక అధికారిచే స్వీకరింపబడును. అదే తేదీగం 3.30 లకు పెండరు తెరవబడును. పెండరు దిపాజిట్ రు 100 లు చెల్లింపవలెను. గవర్నమెంటు ప్రభుత్వపు రంపెనీ మాత్రమే పెండర్లు దాఖలు చేయవలయును పైపులు మిషన్ పేడ్ అయి ఉండవలెను

పైపు వివరం	
1'.0" డయామీటరుగలవి (8 పొడవుగలవి)	18 పైపులు.
1'.6" డయామీటరు గలవి(8"పొడవుగలవి)	9 పైపులు.

(సం) ఎ. శంకరరావు
ది 12-7-67 కార్యనిర్వాహక అధికారి.

విద్య

భగవంతంగున్న శ్రీం కళాశాల, నర్సాపూర్, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం ప్ర.

ఈ విద్యా సంవత్సరం నుండి కళాశాల నడిపేస్తుంది. ఈ క్రింద నుదహరించిన పద్ధతులలో ప్రీయూనివర్సిటీ కోర్సుకు విద్యా బోధనగిడువబడును.

పార్టు I:- ఇంగ్లీసు పార్టు II-తెలుగు. పార్టు III పబ్లిసులు-పిజికల్ సైన్సు. బయలాజికల్ సైన్సు, ఇండియన్ హిస్టరీ. ఎకనామిక్స్, సివిక్సు, మరియు ఇండియన్ హిస్టరీ, ఇండియన్ ఎడ్యుకేషన్సు. ఫిజికల్ సైన్సు మరియు హోమ్‌సైన్సు & సైన్సు; బయలాజికల్ సైన్సు మరియు హోమ్‌సైన్సు & సైన్సు.

వివిధ పబ్లిసులలో అర్హతగల, నమర్థులు మరియు అనుభవంగల ఉపాధ్యాయ వర్గంచే విద్యాబోధన జరుపబడును. ఈనెల ఆరవ వారంలో కాసులు మొదలుపెట్టబడును. హాస్టలు వసతిగలదు. ప్రతి విద్యార్థినుండి నెలకు రు. 60/-లు (బోర్డింగు మరియు లాడ్జింగు కలిపి) వసూలు చేయబడును. స్వంత చిరునామాతో స్టాంపువేయబడిన కవరు వంపినగాని లేదా వ్యక్తిగతంగా హాజరయినగాని కాలేజి ఆఫీసునుండి ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు పారంలు పొందవచ్చును.

లాభదాయకం, అధునాతనం అయిన చిన్న తరహా కుటీర పరిశ్రమ కొద్ది పెట్టుబడితో ప్రారంభించండి.

కొద్ది పెట్టుబడితో పూర్తికాలికంగా కాని, సహాయ పరిశ్రమగా కాని, లాభపరిశ్రమ ప్రారంభించ దలచుకున్నవారు "అధునాతన కుటీర పరిశ్రమలు" అన్న తెలుగు గ్రంథం (రెండవ ముద్రణ) చదవాలి. లాభదాయకమైన చిన్నతరహా పరిశ్రమల గూర్చి ముడివడ్డ దారులు దొరుకుతాయి. యంత్రాలను వాయిదాల పద్ధతిని తెప్పించుకోవడం, లాభ పరిశ్రమలకు ప్రభుత్వ సహాయం వగైరా ఎన్నో విషయాలు దీనిలో ఉన్నాయి. 960 పుటలు. 350 బ

క్రీడాభిరామం

జులై నెలలో పశ్చిమగోదావరికి పంచదార కోటా

జిల్లా కలెక్టర్‌చే నాలుగు వేల టన్నుల విడుదల

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, జులై 11— పశ్చిమ గోదావరి జిల్లాకు నాలుగు వేల టన్నుల పంచదారను విడుదల చేస్తూ కలెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం ఉత్తరువు జారీ చేశారు. ఈ కింది తాలూకాలకు దిగువ చూపిన విధంగా పంచదార కోటా లభిస్తుంది.

భీమవరం 708, చింతలపూడి 109, ఏలూరు 992 కొవ్వూరు 389, నర్సాపురం 726, తాడేపల్లిగూడెం 522, తణుకు 463, నూజివీడు 91 టన్నులను జులై మాసానికి ఇస్తారు.

బేకరీలకు, బిళ్లలు, మిఠాయి దుకాణాలకు, కోవా తయారుచేసేవారికి సూటికి 50 వంతుల పంచదారను తగిస్తారు.

బియ్యం అన్ని రోజు దొరకుతున్నాయి. కాని మొదటి పంటకు చెందిన రకాలకు ధరలు మాత్రం అధికం. వంకసన్నం బియ్యం అన్నిరకాల కంటె చౌకగా దొరకుతున్నాయి. వంకసన్నం బియ్యాన్ని చాల ప్రాంతాలలో విసియోగించరు.

అక్కుమ్పు ధాన్యం 75 కిలోలు రు. 44-50 లు. అక్కుమ్పు సన్న కృష్ణకాటుకలు. కిచిడి సాంబారుకాలకు చెందిన బియ్యం 74 కిలోలు రు, 66 ల నుంచి రు. 68 ల వరకు వున్నది.

పంగుళూరులో ఫెర్టిలైజరీ ఫ్యాక్టరీ సంస్థాపనకు చురుకుగా సన్నాహాలు కొనసాగిస్తున్నవని జులై పదవ తేదీన పైసూరు అసెంబ్లీలో ఆహార మంత్రి శ్రీ జెట్టి ప్రకటించారు.

చేర్పులు — మార్పులు — మార్పులు

మా "శ్రీ గిరిజా" లో కొన్నిమందులు చేర్చి గిరిజా "గోల్డెన్" గిరిజా "పూర్ణా", గిరిజా "ప్యాన్" గైడు లంటూ కొన్ని రకాల గైడ్సు ఇటీవల వెలువడాయి.

ఆశాదీపంలాంటి ఉపాధ్యాయుల, విద్యార్థుల ఆదరాభిమానములను చూరగొన్న మా "శ్రీ గిరిజా గైడ్సు" ను ఈ క్రింది అసలవాళ్ళలో గుర్తించి మరీ తీసికోండి!

"శ్రీ గిరిజా గైడ్సు" రచయిత శ్రీ బి. శోభనాచలంగారు, ప్రచురణ కర్తలు: "శ్రీ గిరిజా వాణీ పబ్లిషర్సు" లని గుర్తించండి.

"శ్రీ గిరిజా గైడ్స్" 3, 4, 5 తరగతులకు

మిక్కిలి ఉపయుక్తములు

శ్రీ గిరిజా వాణీ పబ్లిషర్సు

మెయిన్ బజార్, విజయవాడ — 1

స్థాపితం: 1950 ఫోన్: 3875

విజయ ట్యుటోరియల్ కాలేజి

విజయవాడ-2 హైదరాబాదు-4

18 సం॥ నుండి ప్రయివేటు విద్యారంగమునకు సేవచేయుచున్న మేటి సంస్థ

B. A. B. Sc., P. U. C. S. S. L. C., Matric

మెట్రిక్ చిన్న తరగతులనుండి ఇంగ్లీషు, తెలుగు మీడియం నెక్షన్లు కలవు.

అత్యుత్తమ ఫలితములు:

మెట్రిక్కు 67 లో 13 ఫస్టుక్లాసులు

మిక్కిలి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు

పుస్తకాలు నోట్సు — గ్రామరు బోధించుటలో ప్రత్యేక

లేబరేటరీ — హాస్టలు వసతులు కలవు

క్లాసులు ప్రారంభమైనవి — చేరగోరువారు త్వరపడుడు.

యల్. చిరంజీవిరావు ఎమ్. ఏ.,

ప్రిన్సిపాల్.

ఆంధ్రజ్యోతి

సచిత్ర వార పత్రిక

28—7—67

సంచికనుండి

ప్రారంభం!

కొత్త సీరియల్

శ్రీమతి కొమలాదేవి గారి

"ఆరాధన"

ముందుగా మీ కాపీ రిజర్వు చేసుకోండి!

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Narla Venkateswara Rao.

క్రికెట్:

లెస్టర్ షైర్ చేతిలో ఏడు వికెట్ల తేడాతో ఇండియా జట్టు ఓటమి

లెస్టర్, జులై 11—

లెస్టర్‌షైర్, ఇండియా జట్టుల మధ్య జరుగుతున్న మూడు రోజుల క్రికెట్ పోటీలో ఇండియా జట్టుపై ఏడు వికెట్లతో లెసర్ షైర్ జట్టు గెలుపొందింది.

ఒక కౌంటీ చేతుల్లో ఇండియాజట్టువారు ఓడిపోవడం ఇది నాలుగవ సారి.

లెసర్ షైర్ జట్టు విజయానికి ప్రధాన కారకుడు జాన్ కాటన్.

ఓవర్ నైట్ స్కోరు 0-1తో నిన్న తమ రెండవ ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన ఇండియా జట్టువారు జాన్ కాటన్ చేసిన ఫాస్టు బౌలింగుకు అప్రతిభులై పోయారు.

63 పరుగులకే అందరూ ఔట్ అయ్యారు.

మొదటి ఇన్నింగ్స్‌లో 36 పరుగులు తక్కువగా వున్న లెస్టర్ షైర్ జట్టువారు విజయానికి కావలసిన 100 పరుగులను మూడు వికెట్లు నష్టమయ్యేటప్పటికి చేశారు. ఇంకా 100 నిమిషాల వ్యవధి వుండగానే లెస్టర్ షైర్ జట్టు గెలుపొందింది.

వాడేకర్ రంగం నుంచి నిష్క్రమించిన తర్వాత దూని సూర్తి, చదువోర్డ్ ఆడారు. వీరు పరుగులు చేయడం చాలా కష్టమైపోయింది.

కాటన్ రెండవసారి బౌలింగ్ ప్రారంభించడంతో కొద్దిసేపటికే సూర్తి ఔటయ్యారు. దీనితో ఇండియా జట్టు ఇన్నింగ్స్ దాదాపు ముగిసిపోయింది.

కాటన్ నిన్న ఆటలో చూపిన ప్రావీణ్యం ఇటీవలకెన్నడూ చూపెట్టలేదు.

లెస్టర్ షైర్ జట్టువారు ఒక టూరింగ్ జట్టును గెలవడం 1906 తర్వాత ఇదే ప్రథమం.

1906లో దక్షిణాఫ్రికా జట్టును లెస్టర్ షైర్ జట్టువారు ఓడించి వున్నారు.

స్కోరు బోర్డు

ఇండియన్స్ (మొదటి ఇన్నింగ్స్) 231

లెస్టర్ షైర్ (మొదటి ఇన్నింగ్స్) 245

ఇండియన్స్ (రెండవ ఇన్నింగ్స్) బి. జె. కుండెనీ. బోల్కార్ధీ, కాటన్ 0 ఆర్ ఎస్. సూర్తి, స్పెన్సర్. కాటన్ 15 వాడేకర్. కాటన్ 0, బోర్డే, నైట్ 24, ఎబౌడి బోల్కార్ధు, కాటన్ 3. హనుమంతసింగ్. బోల్కార్ధు కాటన్ 2. సుబ్రమణ్యం. కాటన్. 2. పట్నా. బూత్. కాటన్ 1 వెంకట రాఘవన్. కాటన్ 2. జేడి. బోల్కార్ధు. కాటన్ 8. ప్రసన్న నాట్‌ఔట్ 2. ఎక్స్ ట్రాలు 4 మొత్తం 63

వికెట్ల పతనం: 1-0. 2-0. 3-34. 4-42 5-44 6-46. 7-46. 8-47. 9-60.

బౌలింగ్: కాటన్ 14-4-29-9. స్పెన్సర్ 5-0-11-0. నైట్ 11-4-19-1.

లెస్టర్‌షైర్ (రెండవ ఇన్నింగ్స్) జి. జె. బూత్ జేడి 32. బి. డగ్లస్టన్. వాడేకర్. ప్రసన్న 7. జె. బిర్కెన్‌షా బ్యాటింగ్ 12. పి. సి. ఇన్‌మాన్. సుబ్రమణ్యం. పట్నా 9. పి మార్టర్ బ్యాటింగ్ 3 ఎక్స్‌ట్రాలు. 1. మొత్తం: మూడు వికెట్లకు 100.

వికెట్ల పతనం: 1-66. 2-71. 3-85.

బౌలింగ్: సూర్తి 6-0-14-0 సుబ్రమణ్యం 4-0-11-0. వెంకటరాఘవన్ 1-0-4-0. ప్రసన్న 15-4-36-2. జేడి 13-1-42-1 ఎబౌడి 0-2-0-2-0.

రహీం సోకర్ లీగ్

సికిందరాబాద్ బ్లూస్‌పై సెంట్రల్ పోలీస్ లైన్స్ జట్టు గెలుపు

హైదరాబాద్, జులై 11— సికిందరాబాద్‌లోని జింఖానా గ్రౌండ్సులో జరుగుతున్న రహీం సోకర్ లీగ్ పోటీలో సికిందరాబాద్ బ్లూస్ జట్టును సెంట్రల్ పోలీసు లైన్స్ జట్టు ఓడించినది.

గోషామహల్‌లోని పోలీసు స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ జట్టులమధ్య జరిగిన మరొక మ్యాచ్ డ్రా అయినది.

ఇన్విటేషన్ ఫుట్‌బాల్ టోర్నమెంట్

ఇంటెగ్రల్ కోచ్‌ఫ్యాక్టరీ జట్టు సెమిఫైనల్స్‌లో ప్రవేశం

మదురై, జులై 11 — అలిండియా ఇన్విటేషన్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో సెమి-ఫైనల్స్‌లో ఇంటెగ్రల్ కోచ్‌ఫ్యాక్టరీ జట్టు ప్రవేశించింది. రైల్వే ఇన్‌స్టిట్యూట్ (కాలికట్) జట్టుపై 4-0 స్కోరుతో ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీజట్టు ఈ విజయాన్ని సాధించినది.

భాగీరథి నదిలో ఈత పోటీలు

ఆగస్టు 27 న నిర్వహణ

కలకత్తా, జులై 11 భాగీరథి నదిలో 72 కిలోమీటర్ల, 19 కిలో మీటర్ల ఈత పోటీలు ఆగస్టు 27వ తేదీన జరుగుతాయని నిన్న నిక్కడ ప్రకటించారు.

72 కిలో మీటర్ల పోటీని ముర్షిదాబాద్ స్విమ్మింగ్ అసోసియేషన్ నిర్వహిస్తుంది.

కేరళలో విషం పరిశ్రమ కేంద్రాలలో శిశు సంక్షేమ సంస్థలను ప్రారంభించే విషయమై రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తిరువేంద్రం వార్త.

హర్బాన్స్‌రాయ్ ట్రోఫీ క్రికెట్

క్వార్టర్ ఫైనల్‌లో సర్వీసెస్ జట్టులో హరిచరణ్, సతీశ్‌లచే సెంచరీలు

హైదరాబాద్, జులై 11— హర్బాన్స్‌రాయ్ ట్రోఫీ నిమిత్తం జరుగుతున్న జోనల్ క్రికెట్ టోర్నమెంట్ మూడు రోజుల క్వార్టర్ - ఫైనల్‌లో మొదటి రోజైన నిన్న కంబైన్డ్ స్కూల్స్ దాదిని సెషన్ సర్వీస్ జట్టు వారు చిందులవందు చేశారు.

స్కిప్పర్ హరిచరణ్ సింగ్, సతీశ్ పూరిలు సెంచరీలు చేశారు

హరిచరణ్ 15 "పోర్స్"లో 114 పరుగులు చేశారు.

సర్వీసెస్ జట్టువారు నిన్న ఆట ముగిసే వరకి 5 వికెట్లకు 474 పరుగులు చేశారు.

జంషెడ్పూర్‌లో జరిగిన మరొక క్వార్టర్ ఫైనల్‌లో రెస్ట్ 11 వ జట్టువారు 199 పరుగులకే అంతా ఔటయ్యారు. కంబైన్డు కాలేజెస్ జట్టువారు ఆట ముగిసేసరికి ఒక్క వికెట్ నష్టంలేకుండా 22 పరుగులు చేశారు

స్కోరుబోర్డు:

సర్వీసెస్: (మొదటి ఇన్నింగ్స్) 5 వికెట్లకు 474 పరుగులు. హరిచరణ్‌సింగ్. ఆఫ్. చందర్‌రాజ్ 414, ఎస్. పూరి. చందర్‌రాజ్ జబ్బార్ 167. మిత్రా. దిలీప్. జబ్బార్. 40. సుభాష్. బ్యాటింగ్ 86, ప్రేమ్‌కుమార్. దిలీప్. శబ్బీర్. 8. గోకుల్ ఇందర్‌దేవ్ శబ్బీర్ 2, లక్ష్మణ్ బ్యాటింగ్ 36. ఎక్స్‌ట్రాలు 21. మొత్తం 5 వికెట్లకు 474.

వికెట్ పతనం: 1-223, 2-342, 3-346 4-362 5-364.

బౌలింగ్: దీపక్ 8-0-71-0. ఆఫ్ 11-0 60-0. ఖలీది 8-0-36-0 శబ్బీర్ 25 2-81 -2, చందర్ రాజ్ 13-1-71-1. ముర్దార్ 3-0- 29-0. మజల్ 3-0- 23-0 జబ్బార్ 19-0-64-2 సంజయ్ 1-0-12-0 ఎజయ్ 1-0-5-0.

రెస్ట్ 11 (మొదటి ఇన్నింగ్స్) రామ్ ప్రసాద్. భాజా 14 జయంతీలాల్. నౌషీర్ 46. మాన్‌సింగ్. నౌషీర్ 40 సత్యేంద్రన. రషీద్ మీర్జా ముస్తాక్ 26 అహీద్. ఎహోమ్ నౌషీర్ 12. ప్రజ్లా ద్. రషీద్ నౌషీర్ 1. జహీద్. ఎహోయ్ 1. జి. మోహన్ నాట్‌ఔట్ 27. పి. రాజు. హాయ్ ముస్తాక్ 10 మజీద్‌ఖాన్. భాజా. 16, సాయి శ్. రషీద్. భాజా 0. ఎక్స్ ట్రాలు 6. మొత్తం 199.

వికెట్ల పతనం: 1-25. 2-89. 3-116. 4-1-2. 5-137. 6-146. 7-146. 8-1-9. 9-199.

బౌలింగ్: భాజా 17-6-26-3 అబ్దుల్ హాయ్ 28-14-46-1 నౌషీర్ 35-12-76-4. రజ్జాక్‌రెడ్ 3-0-12-0. మహేశ్ మోహన్ 2-0-16-0. ముస్తాక్ 8-3-17-2.

కంబైన్డ్ కాలేజెస్ మొదటిఇన్నింగ్స్) జోషి బ్యాటింగ్ 10. ముదుస్తార్ బ్యాటింగ్ 12. మొత్తం వికెట్ నష్టంలేకుండా 22

బౌలింగ్: మజీద్ ఖాన్ 5-1-8-0; జయంతిలాల్ 3-1-7-0; పి, రాజు 1-0-7-0.

మహారాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్షం వాకౌట్

బొంబాయి, జులై 11— హోంశాఖ సమాధానం చెప్పవలసిన ప్రశ్నను పట్టణాభివృద్ధి శాఖకు బదిలీ చేసినందుకు. పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పి. జి ఫేర్ సంతృప్తిగా సమాధానాలిచినందుకు విరసనగా నిన్న మహారాష్ట్ర అసెంబ్లీ నుంచి మొత్తం ప్రతిపక్షం వాకౌట్ చేసింది.

కుర్లాలోని మునిసిపల్ ట్రాన్స్‌పోర్టు డిపోకు చెందిన విశ్రాంతి గృహంలోగల శివాజీ చిత్రపటాన్ని తొలగించడం గురించి కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ జి. వి. గణాచార్య ప్రశ్నించారు.

శ్రీ ఫేర్ బదులు చెబుతూ, పోలీసులు ఎంతగా ప్రయత్నాలు జరిపినా ఆ చిత్రపటాలను విధ్వంసంచేసిన దుండగుల ఆచూకీ కనుగొనలేక పోయారన్నారు.

ఫార్మసీలో డిప్లమా కోర్సు

విశాఖపట్నం, హైదరాబాదు, తిరుపతి పాలిటెక్నిక్ సంస్థలలో ఏర్పాటుకు సిఫారసు

సాంకేతిక విద్యాసంస్థ ప్రాంతీయసంఘం సిఫారసు

మద్రాసు, జులై 11—

విశాఖపట్నం, తిరుపతి, హైదరాబాద్‌లలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ సంస్థలలో, ఒక్కొక్కదానిలో 30 మంది విద్యార్థులతో ఫార్మసీలో డిప్లమా కోర్సు ప్రారంభించడానికి అదనపు బోధనా సౌకర్యాలు కలిగించాలని అఖిల భారత సాంకేతిక విద్యాసంస్థ దక్షిణ ప్రాంతీయ సంఘం సిఫారసుచేసింది.

ఈ సంఘం నిన్న ఇక్కడ సమావేశమై దక్షిణ ప్రాంతంలోని వివిధ సాంకేతిక సంస్థలలో హాస్టళ్ళ నిర్మాణానికి 44 లక్షల రూపాయల వ్యయాన్ని కూడా సిఫారసు చేసింది.

దీనివల్ల సేలంలోని ప్రభుత్వం ఇంజనీరింగ్ కాలేజీకి, మదురైలోని త్యాగరాజర్ ఇంజనీరింగ్ కాలేజీకి, కోయంబత్తూరులోని పి.ఎస్.జి కాలేజి ఆఫ్ టెక్నాలజీకి లాభం చేకూరుతుంది.

సాధ్యమైనంతవరకు, ఒక్కొక్కదానికి 100 గదులు వుండేటట్లు హాస్టళ్ళను నిర్మించి, దీనివల్ల రద్దీలేకుండా చేసి, విద్యార్థులకు మంచి సౌకర్యాలు చేకూరగలవని ఈ సమావేశం సూచించింది.

20 లక్షల రూపాయల అంచనా ఖర్చుతో దక్షిణ ప్రాంతంలోని నాలుగు రాష్ట్రాల అవసరాలను తీర్చడానికి కేరళ రాష్ట్రంలోని షోరనూర్‌లో డిప్లమా స్థాయిలో ప్రింటింగ్ స్కూలును ప్రారంభించడాన్ని కమిటీ అమోదించింది.

11.5 లక్షల రూపాయల అంచనా వ్యయంలో సంవత్సరానికి 60 మంది విద్యార్థులను చేర్చుకొనేదానికి వీలుగా బెంగుళూరులో ఫార్మసీలో డిగ్రీ సంస్థను ప్రారంభించడానికి రూపొందించిన ఎత్తికాన్ని ఈ సంఘం అమోదించింది.

భావనగరలో బాష్పవాయు ప్రయోగం

సౌరాష్ట్ర యూనివర్శిటీ స్థాపన ఆందోళన సందర్భంలో

భావనగర్, జులై 11— రాజకోటలో సౌరాష్ట్ర యూనివర్శిటీ ప్రధాన కార్యాలయం ఏర్పాటుపై చెలరేగి ప్రారంభమైన ఆందోళన హింసాత్మకం ధరించడంతో నిన్న ఇక్కడ పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

భావనగర్‌లో యూనివర్శిటీని నెలకొల్పడం గాని, ప్రత్యామ్నాయంగా రెసిడెన్షియల్ యూనివర్శిటీని ఏర్పాటుచేయడం గాని జరగాలని కోరుతూ విద్యార్థులు పట్టణ వీధులలో ప్రదర్శన జరుపుతున్న సందర్భంలో ఈ పరిస్థితి ఏర్పడింది.

పోలీసులు ప్రదర్శకులను చెదిరిపోవాలని కోరగా, ఒక సమూహం పోలీసులపై రాళ్ళు రువ్వింది. కొందరు పోలీసులకు గాయాలు తగిలాయి.

25 మంది పోలీసులు, పెక్కుమంది ప్రజలు గాయపడ్డట్టు, వారిని ఆస్పత్రిలో చర్చినట్టు పోలీసులు చెప్పారు.

ఈ సందర్భంలో సాయంత్రం వరకు పదిమందిని అరెస్టుచేశారు. 15 టెలిఫోన్ స్తంభాలను ప్రదర్శకులు పెరికి వేశారట.

విద్యా విధానంలో అన్ని స్థాయిలలో ప్రవేశపెట్టవలసిన సంస్కరణల గురించి పరిశీలన జరపడానికి నిపుణుల కమిటీని నియమించ దలచినట్టు జులై పదవ తేదీన మద్రాసు అసెంబ్లీలో మంత్రి శ్రీ నెడుంచెళియన్ తెలియజేశారు.

ప్రాచ్యభాషల అభివృద్ధి సంఘం

నివేదిక సమర్పణ జులై నెలాఖరున జరగగలదట

హైదరాబాద్, జులై 11— ప్రాచ్య భాషల అభివృద్ధి సంఘం ముసాయిదా నివేదికను తయారు చేస్తున్నట్టు తెలుస్తున్నది. జులై మూడవ వారంలోగా ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తారు.

సరళ సంస్కృతం పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేయడానికి భారతీయ విద్యాభవన్ ఆంధ్ర ప్రదేశ్ కేంద్రం చేస్తున్న ఏర్పాటులేసిన ఒక సభలో ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ బి. రామకృష్ణారావు పైవిషయాన్ని తెలియచేశారు.

ఈ భవన్ నిర్వహించే సంస్కృత పరీక్షలకు విద్యార్థులకు శిక్షణ ఇచ్చే మరొక కేంద్రాన్ని శ్రీ రామకృష్ణారావు ప్రారంభించారు. సుల్తాన్ బజార్ హైస్కూల్ ఆవరణలో సాయంత్రాలలో ఈ శిక్షణాకేంద్రాన్ని నిర్వహిస్తారు.

ఇద్దరు మిజో విద్రోహుల పథకం

షిల్లాంగ్ జులై 11—మిజో హిల్స్‌లో టుంగ్లో సమీపాన గత మూడు రోజులలో సాయుధులైన ఇద్దరు మిజో విద్రోహులను భద్రతా దళాలు చంపినట్టు నిన్న ఇక్కడి అంతిమ అధికార సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

బజల్‌కు సమీపంలోని మిజో రహస్య స్థావరంమీద జరిపిన అకస్మాత్ దాడులలో మిజో నేషనల్ ఫ్రంట్‌కు చెందిన 25 మంది తిరుగుబాటు దారులను పట్టుకోవడం జరిగింది మరొక నలుగురు నాయుడు మిజో విద్రోహులు కూడా ఆ ప్రాంతంలో గస్తీ చర్యలు జరుపుతున్న భద్రతా దళాలకు లొంగిపోయారు.

అతివాద కమ్యూనిస్టుల దౌర్జన్య చర్యలు

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ఆరోపణ

హైదరాబాద్, జులై 11— నక్సలైట్‌వారి పరిస్థితి నల్లగొండ జిల్లా కొన్నిప్రాంతాలలో మార్క్సిస్టు కమ్యూనిస్టులున్నప్పిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం నిన్న ప్రకటనలో ఆరోపించారు.

కడచిన మూడు నెలలలోగా అతివాద కమ్యూనిస్టులు 114 లో మునగాల వరగాలలో చేసిన నేరాల వంటి దౌర్జన్య చర్యలకు దిగినట్లు అయన ఆరోపించారు.

కాంగ్రెసు మితవాద కమ్యూనిస్టులపై అతివాద కమ్యూనిస్టుల దౌర్జన్య చర్యలు జరుపుతున్నట్టు కూడా పేర్కొన్నారు.

వెనుకబడిన "పల్లపు సాగు"

నీటికోసం రేపల్లె ప్రాంతం రైతుల ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రేపల్లె జులై 11— గుంటూరు జిల్లా రేపల్లె తాలూకాలోని అయకట్టులో ఇంతవరకు ఒక్క ఎకరం కూడా నాటుబడలేదు. కాల్వలకు నీరు వచ్చే ముందుగా నాటు వేయడానికి పంపుల క్రింద, దొరువులకింద దాల మంది రైతులు నారు పెంచారు అని అన్నికణుపులు వేస్తున్నాయి. లేతనారు పెంచుదామంటే నార్లు పోయడానికి కాల్వలకు నీరు లేదు. దిగువ భూమి సాగుదార్లు సంగతి చెప్పనలవికాదు.

గత సంవత్సరం జులై పదవ తేదీనాటికి తాలూకాలో మాగాణీ నాటుబడినవి. అందులో ఈ తాలూకాలో ఎక్కువభాగం ముంపుకు గురై చలి పాడై పోతుంటాయి. ఇటీవలి స్థితిలో ఇంకా ఆలస్యంగా నాట్లు పడితే ముందుకాలంలో ఏదో రూపంలో పైపు ముంపుకు గురవుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఇప్పటికైన కాల్వలలో నీరు సక్రమంగా వదలకపోతే మాగాణీచేలు పూర్తిగా నష్టపోయే ప్రమాదం వున్నది. ఈ సంవత్సరం కాల్వలకు నీరు ఇంత ఆలస్యంగా వదలడానికి కారణం ఎవరు హామీ చెప్పలేదు వున్నారు.

నాగార్జునసాగర్ రిజర్వాయిరు నీటి మట్టం భద్రతకాదిదే నీరుదిగువకు వదలరని. అడ్డపట్టిక్షులలో ప్రతిసంవత్సరం కృష్ణా డెల్టాధూములు అలస్యంగా సాగయి ముంపుకు గురయ్యే ప్రమాదంవున్నదని రైతులు ఆందోళన పడుతున్నారు.

విపణివీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, జులై 11—

వెండి 1 కిలోగ్రాము	354.00
" 10 గ్రాములు	3.50

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	390.00
పాలకొల్లులో	360.00
అమలాపురంలో	320.00

ధాన్యం

అక్కుమ్పు	31.13
వెండ్లు	37.13

బియ్యం

అక్కుమ్పు	68.50
వెండ్లు	73.02

అపరాలు

కందులు	130.00
మినుములు	178.00
పెసలు	195.00
శనగలు	165.00
వేరుశనక్కాయలు	121.73
వేరుశనగ పప్పు	200.00
వేరుశనగ నూనె	410.50

మద్రాసు మార్కెట్

(క్లోసింగ్)

మద్రాసు, జులై 11—

వేరుశనగ నూనె	400.00
వేరుశనగ వెండి	44.00
వేరుశనగపప్పు	157.00
ఆముదం నూనె	310.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, జులై 11—

శ్రీ కె. జయప్రకాశ్‌రావ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. ఫోన్ నెం. 43989)

[ధరలు 100 కె. జి. లకు]

వనుపు	225.00	260.00
కందులు	135.00	140.00
ఎర్ర కందులు చిన్నవి	130.00	132.00
పెసలు	14..00	145.00
మినుములు	180.00	200.00
శనగలు	165.00	170.00
ఉలవలు	67.00	68.00
వత్తి గింజలు	7..00	17.00
పుంచినూనె	40.50	—
పెద్ద కందిపప్పు	185.00	190.00
చిన్న కందిపప్పు	175.00	180.00
మినపప్పు	275.00	280.00
పెసరపప్పు	195.00	198.00
పిరి శనగపప్పు	175.00	178.00
ఇలాతికాయ	140.00	150.00
దనియాలు	150.00	180.00
శనగపప్పు	215.00	220.00
పసుపు	170 00	190.00
మిర్చి	285.00	330.00
గంధపండు	250.00	425.00
ఉల్లిగడ్డలు	25.00	32.00

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాద్, జులై 11 — హైదరాబాద్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రయినింగు డైరెక్టర్ శ్రీ వి ఎస్. రామన్ జనరల్ ఎడ్మిని స్ట్రేషన్ శాఖలో ఎక్స్-ఆఫీషియో సంయుక్త కార్యదర్శి. పౌర సంబంధాల. సమాచార డైరెక్టర్‌గాను శ్రీ వి. ఆర్. కె. శాస్త్రి స్థానంలో నియమితులయ్యారు.

శ్రీ కె. వి. రామారావు నెలూరు జిల్లా పోలీసు సూపరింటెండెంటుగా శ్రీ కె. శరణ్యన్ స్థానంలో నియమితులయ్యారు.

డాక్టర్ ఎం. ఎ. అన్సారీని జిల్లాడిప్యూటి మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ (కుటుంబ నియంత్రణ)గా నియమించారు.

వరంగల్లు బి.సి.డి. వైద్యాధికారి డాక్టర్ పి. గోపాలాజీ జిల్లా డిప్యూటి మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ (కుటుంబ నియంత్రణ) గా నియమితులయ్యారు.

జిల్లా అసిస్టెంటు పౌర సంబంధాల అధికారి శ్రీ ఎస్. దొరస్వామిరెడ్డిని మెదక్ జిల్లా పౌర సంబంధాల అధికారిగా శ్రీ పి. పెందలయ్య స్థానంలో నియమించారు.

శ్రీ పి. పెందలయ్యను కాళీలేక డిస్టు చేశారు.

జిల్లా అసిస్టెంటు పౌర సంబంధాల అధికారి శ్రీ ఎ ఇంద్రసేనరెడ్డిని హైదరాబాద్ జిల్లా అసిస్టెంటు పౌర సంబంధాల అధికారిగా నియమించారు. ఆ స్థానంలో వున్న శ్రీ రామాచారి సూపరింటెండెంటుగా రిపర్టలయ్యారు.

సెలవులు అయిపోగానే శ్రీ పి.వి. కృష్ణారావు ఒంగోలు కమర్షియల్ టాక్స్ ఆఫీసరుగా శ్రీ ఎస్. రాధాకృష్ణయ్య స్థానంలో నియమితులయ్యారు.

ఫిషరీస్ అసిస్టెంటు డైరెక్టర్ శ్రీ బి. ఆర్. ఎ. చలపతిని విశాఖపట్నం ఫిషరీస్ అసిస్టెంటు డైరెక్టరుగా నియమించారు.

జి. రామారావు అమలాపురం సెంట్రల్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సెంట్రల్ డెల్టా ఫిషర్‌మెన్ మేనేజింగ్ డైరెక్టరుగా నియమితులయ్యారు.

శ్రీ ఎం.ఎం. సిద్దిక్వి విజయవాడ ఫిషరీస్ అసిస్టెంటు డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఆ స్థానంలో వున్న సయ్యద్ మహమ్మద్‌కు నెలపు మంజూరయింది.

విజయవాడ ఇంటెన్సివ్ కాటిల్ డెవలప్‌మెంటు డిప్యూటి డైరెక్టర్ శ్రీ పి. రంగారెడ్డికి పదవి చేరే నుంచి 90 రోజుల పాటు నెలపు మంజూరయింది

అగ్రికల్చర్ డైరెక్టోరేట్ ఫీల్డు ఆఫీసర్ (స్టాటిస్టిక్స్) శ్రీ ఎస్. పురుషోత్తమరెడ్డిని అగ్రికల్చర్ డైరెక్టోరేట్ అసిస్టెంటు స్టాటిస్టీషియన్‌గా నియమించారు.

చక్రములు ఎక్కడ నడుచుచున్నా





Firestone

పైరస్టోన్, ట్రాన్స్‌పోర్టు ట్రక్ టైర్ల శ్రేష్ఠతకు, సేవకు మీ గుర్తు

మీకు సదుపాయముల నిమిత్తం 'సూపర్-టన్'

మీరాకిల్ రబ్బరుతో నిర్మించబడినది.

✔ [illegible]

✔ [illegible]

✔ [illegible]

DGC 39